



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 347 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 21 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :347 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 21 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



## ఇళ్లు లేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే పూర్తవ్వాలి

**గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

**వచ్చే ఏడాది మార్చి కల్లా 10 లక్షల ఇళ్ల నిర్మాణం**

**నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహప్రవేశాలు**

**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిళ్లు ఉండాల ని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టుల ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశిం చారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధవారం నాడు సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం....రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు**


రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్ మన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా... వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు

వివరాలు 2లో..

## 30 రోజులు కస్టడీలో ఉంటే.. పీఎం, సీఎంల పదవి రద్దు

- జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కొత్త బిల్లులు
- లోక్‌సభలో మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా
- రాజకీయాల్లో నైతిక విలువలు పెంచడమే లక్ష్యమని స్పష్టీకరణ
- అరెస్టయిన 30 రోజుల్లో బెయిల్ రాకపోతే పదవిలో కొనసాగేందుకు అనర్హులు
- బెయిల్ లభించిన తర్వాతే తిరిగి పదవులు చేపట్టేందుకు అవకాశం
- ఇది ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అంటూ విపక్షాల ఆందోళన
- కేంద్రంపై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం





**పెన్ పవర్ డెస్క్:** జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కేంద్రం కొత్త బిల్లు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లుపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలను పునరుద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక బిల్లు తెచ్చిందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయి జైల్లో ఉన్న వ్యక్తులు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు వంటి ఉన్నత రాజ్యాంగ పదవుల్లో కొనసాగకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. స్పీకర్ అనుమతితో సభ ముందు ఈ బిల్లులను ఉంచినట్లు ఆయన తెలిపారు.

**బిల్లుల్లోని ప్రధాన నిబంధనలు ఇవే: అమిత్ షా**

**1. జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు**

ఏదైనా కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న వ్యక్తి.. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా గానీ, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిగా గానీ తన విధులను నిర్వర్తించలేరు. వారు తమ పదవిలో కొనసాగడాన్ని ఈ బిల్లులు పూర్తిగా నిరోధిస్తాయి.

**2. 30 రోజుల గడువు**

అరెస్టయిన రాజకీయ నాయకుడు 30 రోజుల్లోగా బెయిల్ పొందడంలో విఫలమైతే, 31వ రోజున వారిని పదవి నుంచి తప్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వారిని తొలగించకపోతే, చట్టప్రకారం వారు ఆ పదవిలో

వివరాలు 2లో..

## ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు... వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం




- మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం
- ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దుతామన్న లోకేష్
- ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నదే లక్ష్యమని స్పష్టీకరణ
- ఆవిష్కర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ
- రతన్ టాటా ఆదర్శాలకు ఈ హబ్ అంకితమని వెల్లడి
- యువతకు మార్గనిర్దేశం చేయనున్న టాటా, అమర్ రాజా వంటి దిగ్గజాలు

వివరాలు 2లో..

## నేరస్థులు రాజకీయ ముసుగు వేసుకున్నారు..



- సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం
- ప్రతిపక్ష హోదా రానీ ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని ఎద్దేవా

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి పాలనలో జరు గుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగిం దని మంత్రి

వివరాలు 2లో..

## కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టులో షాక్.. తాడిపత్రి వెళ్లేందుకు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు రద్దు!




- తాడిపత్రి వెళ్లేందుకు భద్రత కల్పించాలన్న ఉత్తర్వులు రద్దు
- సింగిల్ జడ్జి ఆదేశాలను సస్పెండ్ చేసిన డివిజన్ బెంచ్
- కేతిరెడ్డి వస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని పోలీసుల వాదన

వివరాలు 2లో..

## రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరు

- విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పులు తీర్చి, అమ్మే కుట్ర చేస్తున్నారన్న బొత్స
- 'సూపర్ సిక్స్' పథకాల అమలులో స్పష్టత లేదని వ్యాఖ్య
- అర్హులకు పింఛన్లు, సంక్షేమ పథకాలు అందట్లేదని ఆరోపణ

వివరాలు 2లో..



## లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ.. ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లిన సభ!

**లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం**

**సరిహద్దులు దాటి, విదేశాల నుంచి ఆడే మనీ గేమ్‌లపై పూర్తి నిషేధానికి ప్రతిపాదన**

**బిల్లు ప్రవేశపెట్టగానే తీవ్ర గందరగోళం సృష్టించిన ప్రతిపక్షాలు**

**ప్రతిపక్షాల వైఖరిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి**

**యువతను, ఆర్థిక వ్యవస్థను కాపాడటమే బిల్లు ముఖ్య ఉద్దేశం**

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:** లోక్‌సభ బుధవారం తీవ్ర గందరగోళం మధ్య ప్రారంభమైంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుపై రగడ చెలరేగింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు 2025'ను సభలో ప్రవేశపెట్టగానే ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసనలకు దిగారు. వారి ఆందో ళనలతో సభా కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో సభ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.

**ప్రతిపక్షాల తీరుపై మంత్రి రిజిజు ఆగ్రహం**

సభలో ప్రతిపక్షాల తీరుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యుల ప్రవర్తనను



## ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి తీసుకెళ్తోంది



వివరాలు 2లో..

- మంత్రుల తొలగింపు బిల్లుపై రాహుల్ గాంధీ స్పందన
- అరెస్ట్ అయిన మంత్రులను తొలగించే బిల్లుపై తీవ్ర వివాదం
- ఇది రాజకీయ కక్ష సాధింపులకు దారితీస్తుందని ఆందోళన
- పారదర్శకత కోసమేనని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- ప్రస్తుతం పార్లమెంటులో బిల్లుపై కొనసాగుతున్న చర్చలు
- ప్రజాస్వామ్య విలువలకు ఇది గొడ్డలిపెట్టు అన్న ప్రతిపక్షాలు

## నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి...

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**



- కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో తీవ్ర విషాదం
- పాఠశాల సమీపంలోని నీటి కుంట లో పడి ఆరుగురు చిన్నారుల మృతి
- మృతులంతా ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులుగా గుర్తింపు
- ఆడుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంట లో పడిపోయిన చిన్నారులు
- ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఎవరేమనుకున్నా.. తగ్గేదే లే.. ముందుకు పోవడమే మార్గం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అనుకున్నదే చేస్తారు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కు తగ్గరు. తనకు అనుకూలమైన మీడియా వ్యతిరేకించినా తాను మాత్రం అనుకున్న దారిలోనే ముందుకు వెళతారు. అందులో పీ4 పథకం పై ఆయన ముందుకు వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. ఎవరేమనుకున్నా.. ఎవరేం చెప్పినా తన ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. పేదరిక నిర్మూలన అంటే మొత్తం పేదరికం రూపుమాపడం కాదని, కనీసం వాళ్లు తమ కుటుంబాన్ని పోషించుకునే స్తోమతను కల్పించడమే తన ఉద్దేశ్యమని చెప్పకనే చెప్పుకొచ్చారు. ఇందుకోసం వెనక్కు తగ్గబోమని, పేదవాళ్ల కోసం మనసున్న వాళ్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పదే పదే పిలుపు నిస్తున్నారు.

**పేదల కుటుంబాన్ని...**

గత ఉగాదికి పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అయితే అప్పటి నుంచి పేదల కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులను కూడా ఎంపిక చేసుకుంటూ వెళ తున్నారు. తాను నియోజకవర్గాలను పర్యటించినప్పుడు కనీసం రెండు, మూడు బంగారు కుటుంబాలను గుర్తించే పనిగా పెట్టుకున్నారు చంద్రబాబు నాయుడు. ఇప్పటికే ఈ పథకం కింద దాదాపు పదమూడు లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. అలాగే మార్గదర్శకులుగా ఉండేందుకు దాదాపు 1.40 లక్షల మంది ముందుకు రావడం కూడా పథకం విజయవంతమవుతుందన్న నమ్మకంతో ఉన్నారు. వీరిలో ప్రవాసాంధ్రులతో పాటు పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు.

**సంపద సృష్టించడమంటే...**

సంపద సృష్టించడమంటే పేదల ఇళ్లల్లో వెలుగు నింపడమేనని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పథకం వల్ల కొన్ని కుటుంబాలయినా కూడు, గుడ్డ, నివాసానికి ఇబ్బంది లేకుండా ఉండగలిగితే సగం విజయం సాధించినట్లేనని నమ్ముతున్నారు. ఎంతమందికి అవకాశాలు కల్పించామన్నది కాకుండా వారు జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. దీనివల్ల పేదల కుటుంబాల్లో తొలుత మానసికంగా ధైర్యంవస్తుందని, తర్వాత వారు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవడమే కాకుండా పది మందికి ఉపయోగపడేలా తయారవుతారన్నది చంద్రబాబు ఆలోచన. ఈ మేరకు తన సొంత మీడియాలో విమర్శలు వచ్చినా లెక్క చేయడం లేదు. పీ4 పథకం ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. మరి ఈ పథకం సక్సెస్ అయితే మాత్రం చంద్రబాబు నాలుగో పర్యాయంలో నూతన పథకంతో జనంలోకి వెళ్లినట్లే అనుకోవాల్సి ఉంటుంది.

# నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి... సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఆడుకోవడానికి వెళ్లిన ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, చిగిలి గ్రామంలోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే ఆరుగురు విద్యార్థులు పాఠశాల సమీపంలో ఆడుకునేందుకు వెళ్లారు. అక్కడ ఉన్న ఓ నీటి కుంట వద్దకు చేరుకున్న చిన్నారులు, అదుపుతప్పి ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ఆరుగురూ అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది: సీఎం చంద్రబాబు**

ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆరుగురు చిన్నారులు ఒకేసారి మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. "ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబాలకు తీరని లోటు. వారికి కడుపుకోత మిగిల్చింది. ఈ ఘటన అత్యంత బాధాకరం" అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముఖ్యమంత్రి, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ.. ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లిన సభ!

- మొదటి పేజీ తరువాయి

చూసి పాఠశాల పిల్లలు కూడా ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. "అంతరిక్ష రంగంలో మనం సాధించిన విజయాలపై చర్చించేందుకు కూడా వారు అనుమతించడం లేదు. ప్రజలంతా గమనిస్తున్నారు" అంటూ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

**బిల్లులోని ముఖ్యాంశాలు ఏమిటంటే..?**

ఈ-స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమింగ్‌తో సహా మొత్తం ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చి నియంత్రించేందుకు ఈ బిల్లును రూపొందించారు. దీని కోసం జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా రాష్ట్రాల సరిహద్దులు దాటి లేదా విదేశాల నుంచి నిర్వహించే డబ్బుతో కూడిన ఆన్‌లైన్ గేమ్‌లను పూర్తిగా నిషేధించాలని ఈ బిల్లు లక్ష్యంగా పెట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ వల్ల యువత వ్యసనాలకు బానిస కావడం, మోసాలు, వ్యక్తిగత డేటా ఉల్లంఘనలు వంటి సమస్యలను అరికట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థిక వ్యవస్థ, జాతీయ సార్వభౌమత్వ పరిరక్షణ కూడా ఈ బిల్లు ఉద్దేశాలలో ఒకటి.

# ఇళ్లు లేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే పూర్తవ్వాలి

- మొదటి పేజీ తరువాయి

తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్ మన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్ధిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.

**తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం**

2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్ధిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

# నేరస్థులు రాజకీయ ముసుగు వేసుకున్నారు..

- మొదటి పేజీ తరువాయి

నిమ్మల రామానాయుడు ఆరోపించారు. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించడమే లక్ష్యంగా అమరావతి కొట్టుకుపోతుందని, బెజవాడ మునిగిపోతుందని పోస్టులు పెట్టి వైరల్ చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమలో రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయని, చంద్రబాబు సారథ్యంలో వాటర్ మేనేజ్మెంట్, ఫ్లడ్ మేనేజ్మెంట్ తో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగితే తమ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందనే భయాందోళనలతో వైసీపీ నేతలు ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేరస్థులు రాజకీయ ముసుగు ధరించి పార్టీని నడుపుతున్నారని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష హోదా కూడా రాని ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని ఎద్దేవా చేశారు. భారతీయులంతా పండుగలా జరుపుకునే ఆగస్టు 15 వేడుక రోజు జాతీయ జెండాను కూడా ఎగరవేయకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ వింత పోకడలకు తెరలేపారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

# ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు... వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సరికొత్త ఆవిష్కరణలకు చిరునామాగా, 'ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువత తమ వినూత్న ఆలోచనలకు పదును పెడితే, వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం, పారిశ్రామిక దిగ్గజాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన భరోసా ఇచ్చారు. ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు, వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం... ప్రతి యువకుడు విద్యార్థి దశ నుంచే మెరుపులాంటి ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. మంగళగిరి సమీపంలోని ఎన్ హెచ్-16 పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన దార్శనికతను ఆవిష్కరించారు.

**రతన్ టాటా ఆశయాలకు అంకితం**

ఈ ఇన్నోవేషన్ హబ్ కేవలం ఒక భవనం కాదని, రాష్ట్రంలోని లక్షలాది మంది యువత ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిరూపమని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "భరతమాత ముద్దుబిడ్డ, అత్యున్నత నైతిక విలువలు కలిగిన మహోన్నత వ్యక్తి శ్రీ రతన్ టాటా జీ స్ఫూర్తితో ఈ కేంద్రాన్ని నెలకొల్పాం. ఆయన కన్నుమూసినప్పుడు మేం క్యాబినెట్ సమావేశంలో ఉన్నాం. ఆ మహనీయుడి సేవలకు గుర్తుగా, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ హబ్‌ను ఆయన ఆదర్శాలకు అంకితం చేస్తున్నాం" అని లోకేశ్ భావోద్వేగంగా తెలిపారు.

**ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త**

ఈ సందర్భంగా నారా లోకేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలను వివరిస్తూ, గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటీ నిపుణుడు ఉండాలని ఆయన ఆకాంక్షించారని, నేడు రాష్ట్రంలోని 1.3 కోట్ల కుటుంబాల్లో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వెల్లడించారు. చంద్రబాబు కూడా ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త అని, హెరిటేజ్ సంస్థను ప్రారంభించడానికి ముందు ఆయన మూడుసార్లు విఫలమయ్యారని గుర్తుచేశారు. "చిత్తూరు జిల్లా రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో ప్రారంభించిన హెరిటేజ్, నేడు 12 రాష్ట్రాల్లో రూ.5 వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యంగా విస్తరించింది. వైఫల్యాలు ఎదురైనా పట్టుదల, నిబద్ధతతో పనిచేస్తే అద్భుతాలు సాధించవచ్చనడానికి ఇదే నిదర్శనం" అని అన్నారు. చంద్రబాబు పని రాక్షసుడని, ఉదయం 10 గంటలకు ఒక పని అప్పగిస్తే, 15 నిమిషాలకే దాని పురోగతి గురించి అడుగుతారని, ఆయనతో కలిసి పనిచేయడం కష్టమైనా రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**ఆవిష్కర్తలకు పారిశ్రామిక దిగ్గజాల అండ**

యువ ఆవిష్కర్తలకు కేవలం ప్రభుత్వమే కాకుండా, పారిశ్రామిక దిగ్గజాలు కూడా అండగా నిలిచేలా ఒక ప్రత్యేకమైన నమూనాను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. అమర్ రాజా, గ్రీన్ కో, జిందాల్, అదానీ, టాటా గ్రూప్ వంటి సంస్థలు యువత ఆలోచనలకు మార్గనిర్దేశం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. "టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ గారు ఏపీ పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు" అని లోకేశ్ పేర్కొన్నారు. ఆవిష్కరణలంటే కేవలం ఐటీ రంగమే కాదని, గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆరోగ్యం, బయో డిగ్రేడబుల్ ఉత్పత్తుల వంటి అన్ని రంగాల్లోనూ వినూత్న ఆవిష్కరణలకు అపార అవకాశాలున్నాయని ఆయన సూచించారు.

## 30 రోజులు కస్టడీలో ఉంటే..

# పీఎం, సీఎంల పదవి రద్దు

- మొదటి పేజీ తరువాయి

కొనసాగే అర్హతను వాటంతట అవే కోల్పోతారు. అయితే, న్యాయ ప్రక్రియ ద్వారా బెయిల్ పొందిన తర్వాత తిరిగి వారిని ఆ పదవుల్లో నియమించేందుకు అవకాశం ఉంటుంది.

**3. నైతిక విలువల పరిరక్షణే లక్ష్యం**

రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, నేతలు అరెస్ట్ అయిన తర్వాత కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేయరని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో కొందరు ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయినా రాజీనామా చేయకుండా జైలు నుంచే ప్రభుత్వాలను నడుపుతున్న దిగ్భ్రాంతికరమైన సంఘటనలు దేశం చూసిందని ఆయన గుర్తుచేశారు. ఈ జాడ్యంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, రాజకీయాల్లో దిగజారుతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.ఽ ఈ సందర్భంగా, ఒక మంత్రి, ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం సరైనదేనా? అనే విషయాన్ని దేశ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా అన్నారు.

# కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టులో షాక్..

వైసీపీ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన తాడిపత్రి వెళ్లేందుకు భద్రత కల్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

వివరాల్లోకి వెళితే, కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి పర్యటనకు భద్రత కల్పించాలని ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి పోలీసులను ఆదేశించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ అనంతపురం ఎస్పీ జగదీశ్ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగే అవకాశం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.పోలీసుల వాదనలతో ఏకీభవించిన డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాల్సిందిగా కేతిరెడ్డి పెద్దారెడ్డికి నోటీసులు జారీ చేసింది. దీంతో ప్రస్తుతానికి ఆయన తాడిపత్రి వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. ఈ కేసుపై తదుపరి విచారణను మూడు వారాల తర్వాత చేపట్టనున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది.

# రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరు

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, ఏ వర్గం కూడా ప్రభుత్వ పనితీరుతో సంతోషంగా లేదని ఆయన విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే విషయంలో తమకు రెండు నాల్కల ధోరణి లేదని బొత్స స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీతో ప్లాంట్ అప్పులు తీర్చిన తర్వాత దాన్ని ప్రైవేటుకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీ పర్యటనల్లో చంద్రబాబు ఈ కీలక అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు.అదేవిధంగా, ప్రభుత్వం ఘనంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాల అమలులో స్పష్టత కొరవడిందని బొత్స విమర్శించారు. సరైన కారణాలు లేకుండా అర్హులైన వితంతువులు, వికలాంగులకు పింఛన్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. 'తల్లికి వందనం' వంటి పథకాల్లోనూ కోతలు పెడుతున్నారని, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి తీసుకెళ్తోంది

క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ అయిన మంత్రులను వెంటనే పదవి నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న బిల్లు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి నెట్టివేస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపులకు అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు.బుధవారం నాడు ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "అరెస్ట్ అయినంత మాత్రాన నేరం రుజువైనట్లు కాదు. కానీ ఈ బిల్లు ద్వారా ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు పాల్పడే ప్రమాదం ఉంది. ఇది న్యాయవ్యవస్థ స్వేచ్ఛను హరించడమే. అధికారం న్యాయాన్ని శాసించే పరిస్థితులు తలెత్తుతాయి" అని హెచ్చరించారు.అయితే, ఈ విమర్శలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటూ, అరెస్ట్ అయిన వ్యక్తి మంత్రి పదవిలో కొనసాగడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ గొంతు నొక్కేందుకే కేంద్రం ఇలాంటి చట్టాలు చేస్తోందని ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం పార్లమెంటులో ఈ బిల్లుపై చర్చ జరుగుతుండగా, రాబోయే రోజుల్లో దీని భవితవ్యం తేలనుంది. ఈ బిల్లు చట్టంగా మారితే, దేశ రాజకీయాల్లో మంత్రుల అధికారాలు, బాధ్యతలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## పూర్ణాహుతితో సంగోపాంగ శ్రీ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం




**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 20 :** భక్తుల ఐశ్వర్యం, ఆయురారోగ్య సంపదలు కాంక్షిస్తూ తిరుమల ధర్మగిరిలోని శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞానపీఠంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం బుధవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిసింది. మొత్తం 32 మంది వేదపండితుల సమక్షంలో జరిగిన ఈ మహాయాగంలో వేదపారాయణం, సుందరకాండ పారాయణం తదితర వైదిక క్రతువులు జరిగాయి. ఈ యాగానికి హాజరైన టీటీడీ ఈవో జె.శ్యామలరావు మాట్లాడుతూ సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం వైభవంగా ముగిసిందని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో విశ్వశాంతి యాగాలు, హవనాలను నిర్వహించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందని అన్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ మహాయాగంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఎస్వీ వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

## తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో స్పోక్‌లను వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు







**తిరుపతి, పెన్ పవర్ ఆగస్టు 20 :** అమరావతి కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించడంతో పాటు వర్చువల్ గా తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో ఏర్పాటు చేసిన ఐదు స్పోక్స్ కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుప్రారంభించారు.బుధవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీస్ ఏర్పాటు చేసిన తిరుపతి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ,తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్లు ఆచార్య అప్పారావు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి లతో కలిసి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ,జ్యోతి ప్రజ్వలన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ముఖ్య ఆహ్వానితులు తిలకించారు. అనంతరం ఐదు స్పోక్స్ కేంద్రాలలో కార్యక్రమానికి హాజరైన వారు ఆవిష్కరణ ఆంధ్ర ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా మీడియాతో శ్రీ కాళహస్తి ఎం.ఎల్.ఏ బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు ఎన్.డి ఏ ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇది యువ పారిశ్రామికులు మరియు తమ స్వంత స్టార్టప్ వ్యాపారం మొదలు పెట్టాలనుకునేవారికి అద్భుతమైన అవకాశమన్నారు.ఎవరైనా మంచి ఆలోచనలు కలిగి, ఉత్సాహం ఉన్న వారు ఒక మార్గదర్శకత కోసం, మంచి కారణం కోసం వేచి చూస్తున్న వారి కోసం ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గొప్ప అవకాశంగా మారుతుందన్నారు. గడిచిన 24 గంటల్లో 1,60,000 మంది యువకులు తమ కంపెనీలు స్టార్ట్ చేసేందుకు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో కొత్త వరల్డ్ రికార్డ్ గా మారిందన్నారు. తాను చంద్రబాబు గురించి వినగానే తనకు ఒక ఆలోచన వచ్చిందని, కష్టపడి చదివి ఏదో ఒకటి అవ్వాలని కోరుకునే ప్రతి యువతీ యువకులకు ఇది మంచి అవకాశం అన్నారు. ఈ హబ్ ద్వారా రతన్ టాటా ఎప్పటికీ అందరి మదిలో చిరస్థాయి గా నిలచిపోతారన్నారు. నేడు ఒకేసారి ఐదు చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్స్ కేంద్రాలను మొదలు పెట్టారన్నారు. ఆ ఐదింటిలో ఒకటి తిరుపతి కావడం తనకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. అలాగే, ప్రతి ఎంట్రప్రెన్యూర్‌కి కూడా ఒక లక్ష్యం ఉంటుందన్నారు. విజన్ 2020 అని ముఖ్యమంత్రి అన్నప్పుడు అందరు నవ్వుకున్నారని, అది సాకారం అయ్యాక ముఖ్య మంత్రి ముందు చూపు ఏమిటో అందరికి తెలిసిందని, అదే క్రమంలో నేడు విజన్ - 2047 ను మన ముందుకు తెచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి దూరదృష్టి ఉన్న నాయకుడన్నారు. ఆయన ఎప్పుడూ యువ వ్యాపారులను సరైన దారిలో నడిపే వ్యక్తిగా ముందుంటారన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ .. నేడు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మరియు స్పోక్స్ కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంభించారన్నారు. ఇది ఇన్నోవేషన్ మరియు ఇన్క్యుబేషన్ కోసం హబ్ అండ్ స్పోక్ మోడల్. హబ్ అమరావతిలో ఉంటుందని, రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, తిరుపతి లలో ఐదు స్పోక్స్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి స్పోక్ కేంద్రంలో ఒక లీడ్ పార్ట్నర్ ఉంటారని,తిరుపతికి అదాని లీడ్ పార్ట్నర్ అన్నారు. వారితో పాటు మరో రెండు కంపెనీలైన నవయుగ, అమర్ రాజా లు కూడా లీడ్ పార్ట్నర్ లుగా ,ఇవి కాకుండా నాలెడ్జ్ పార్ట్నర్ గా ఐ.ఐ.టిఉందన్నారు. ఇది ప్రభుత్వ, కార్పొరేట్ మరియు అండ్ అకడమిక్ రంగాల సమ్మేళనమన్నారు. అందరం కలిస్తేనే ఇన్నోవేషన్ సాధ్యం అని, ఒక్క సెక్టార్ మాత్రమే కాదు, మనమందరం కలిసి పనిచేస్తేనే కొత్త ఆలోచనలు వెలువడతాయన్నారు. దేశంలోనే తొలిసారిగా ఒక వినూత్నమైన మోడల్ ను రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంబిస్తూ దేశంలోనే జాతీయ సంపన్నుడు గా పేరుగాంచిన రతన్ టాటా పేరు తో ఈ హబ్ ను ప్రారంభించారన్నారు. టాటా సన్స్ ప్రధాన భాగస్వామి గా, పెద్ద పరిశ్రమలు జ్ఞాన భాగస్వాములుగా ఉన్నారన్నారు. తిరుపతి జ్ఞాన నగరం అని ఇక్కడ ఐ.ఐ.టి, ఐసర్, మహిళా విశ్వవిద్యాలయం, SV విశ్వవిద్యాలయం, వెటర్నరీ విశ్వవిద్యాలయం, IIIT, క్రియా విశ్వవిద్యాలయం, మోహన్ బాబు యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, సంస్కృత యూనివర్సిటీ ఇలా 14 జాతీయ, రాష్ట్ర యూనివర్సిటీలున్నాయన్నారు. ఒకవైపు అకడమిక్ యూనివర్సిటీలున్నా, ఇంకో వైపు ఇండస్ట్రీ పరంగా చూస్తే శ్రీసిటీ, నాయుడుపేట పార్క్ లాంటివి అద్భుతమైన ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయన్నారు. రౌత్ సురమాల వస్తున్నదని అలాగే కృష్ణపట్నం పోర్టు వద్ద క్రిస్ సిటీ ఉందని, ఇక్కడ ఒక ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ 1 మరియు 2 ఉన్నాయన్నారు. ఇలా చూస్తే, మంచి ఇండస్ట్రీ వాతావరణం ఉందని. నిజానికి, మన జిల్లా GDPలో కూడా 45% ఇండస్ట్రీ నుండి వస్తుందన్నారు. ఎవ్వరికైనా ఎంట్రప్రెన్యూర్ అవ్వడానికి గొప్ప అవకాశం ఉందిని, గౌ.ముఖ్య మంత్రి గారు ఇచ్చిన పిలుపు మేరకు ఒక్క కుటుంబానికి ఒక ఎంట్రప్రెన్యూర్ రావాలని, ప్రతి కుటుంబంలో ఒక ఎంట్రప్రెన్యూర్ తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్ల క్రితం, ఆయన ప్రతి ఇంట్లో ఒకరు ఐటీ రంగంలో ఉండాలని పిలిచారని ఇప్పుడు, దాదాపు ప్రతి ఇంట్లో ఒకరు ఐటీ రంగంలో ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి చాలా మంది విదేశాల్లో కూడా స్థిరపడ్డారన్నారు. వారి ద్వారా సంపద కూడా ఏర్పడిందన్నారు. 2047కి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త ఉండాలన్నదే ప్రధాన లక్ష్యం అన్నారు. ఇది మంచి, ప్రత్యేకమైన, క్రియేటివ్ మోడల్ అని పరిశ్రమ భాగస్వాములన్నింటి సహకారంతో ఈ కేంద్రాలను ముఖ్యమంత్రి రూపొందించారన్నారు. యాజమాన్యాలు స్కిల్ డెవలప్‌మెంట్ చేయొచ్చు, ఉద్యోగాలు సృష్టించొచ్చు, అవసరమైన ప్రతిదీ ఈ స్పోక్స్ లో ఉందన్నారు.తిరుపతి జిల్లాతో పాటు చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలకు చెందినా వారు ఈ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మీడియా ద్వారా పిలుపునిచ్చారు. అనంతరం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్ర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మత్స శాఖ, సెన్సార్ సింక్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్, కేతన టెక్ బీస్,ఆటో కంపోసైట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫోక్స్ లింక్ ,కార్బన్ సెల్స్,మనోడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పైపర్ పిక్సెల్ రోబోటిక్ ప్రైవేట్ లిమిటెడ్, మైండ్ ట్రానిక్స్ జుమాంజి బాక్స్, రోబో మాక్ ఎన్జీఈఎన్ వాటర్ సొల్యూషన్స్, కోకో మంత్రా, ఎనర్జీ ఎఫిషియన్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఫ్రెండ్లీ ఫోరం, ఏఈడిఏఏ ఎక్విప్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, పల్పియో జ్యూస్ సంస్థల స్టాల్స్ లను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్, ప్రజాప్రతినిధులు, ఆయా పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులు, తదితరులుపాల్గొన్నారు.


## బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈవో



**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 20 :** సెప్టెంబర్ 24వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో చేస్తున్న ఏర్పాట్లను టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ సీవీఎస్వో మురలీకృష్ణలతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాలరీల్లో భక్తులు ఇబ్బంది పడకుండా వాహన సేవలను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఈవో అధికారులను ఆదేశించారు.

సెప్టెంబర్ మొదటి వారంలోపు ఇంజినీరింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం ఈవో మీడియాతో సెప్టెంబర్ 24వ తేది ధ్వజారోహణం రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భద్రతా చర్యలపై క్షేత్రస్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. మాడ వీధుల్లో అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్యం కోసం అదనపు సిబ్బంది నియమించనున్నట్లు తెలిపారు. గ్యాలరీల్లో ఉన్న ప్రతి భక్తుడికి అన్న ప్రసాదాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది గరుడవాహన సేవకు 3 లక్షలకు పైగా భక్తులు విచ్చేశారని, అందుకనుగుణంగా ఈ ఏడాది అదనపు ట్రిప్పులు తిప్పేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా పార్కింగ్ ప్రణాళికలు రూపొందించి తిరుపతిలో కూడా పార్కింగ్‌లు ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సుల్లో తిరుమలకు వచ్చేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో లోకనాథం, అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## కుప్పంలో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్




**చిత్తూరు, పెన్ పవర్ ఆగస్టు 20 :** కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. బుధవారం కుప్పంలోని రాష్ట్రంలో తొలిసారిగా కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగించడంతో వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవచ్చున్నారు. తద్వారా ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా కుప్పం నియోజకవర్గ పరిధిలోని 13 పీహెచ్‌సిలు, 92 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఈ కేంద్రం సేవలందించ నుందని రోగుల కన్సల్టెన్సీ సేవలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డిజిటల్ నర్వ్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ హాజరు రిజిస్టర్ ను పరిశీలించి, ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, డాక్టర్లు ఏ సమయానికి వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు అందు బాటులో ఉండి సెలవు రోజుల్లో కూడా హాజరుకావాలని, సెలవు రోజు హాజరైన డాక్టర్ కి ప్రత్యాయంగా ఇంకో రోజు సెలవు తీసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ నర్వ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

### ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు : జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్




**నంద్యాల,పెన్ పవర్ ఆగస్టు 20 :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ ల పై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎస్సీ ఎస్టీ ల గ్రామాల వివరాలు సేకరించి అక్కడ జరుగుతున్న అన్యాయాలపై ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటు చేసుకోకుండా చూడాలన్నారు.

జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా చూడాలన్నారు. జిల్లాలోని పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, డీఎస్పీలు, డివిఎంసి సభ్యులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నన్నారి జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి




**ఆత్మకూరు-నంద్యాల పెన్ పవర్ ఆగస్టు 20 :** బుధవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు గ్రామంలో నన్నారి జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్‌ని స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, మహిళా సంఘ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలి : జిల్లా కలెక్టర్



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 20 :** జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల వరకు భూమి కావాల్సి ఉండగా, కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో ఉన్న సర్వే నంబర్ 169/170లో ఉన్న 30.75 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయం కోసం అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సందర్శించి ఆర్డీఓ, తహసీల్దార్, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కంబదూరు మండలంలోని పాళ్లూరు రెవెన్యూ గ్రామం పరిధిలోని గొల్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల మధ్యలో సర్వే నంబర్ 242లో ఉన్న 158 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గురువారం మరోసారి భూమిని పరిశీలించాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని ఎకరాల భూమి అందు బాటులో ఉంది, తదితర వివరాలను మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భూగర్భజలాలు ఎంతలోతులో పడుతుంది, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంత బాబు, డిఐ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ బాలకిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిసిన బాలాలయం





కడప పెన్ పవర్ ఆగస్టు 20 : దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బాలాలయ కార్యక్రమాలు బుధవారం ఉదయం పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం 9.30 గంటలకు మహాపూర్ణాహుతి, ఉదయం 10 నుంచి 11.15 గంటల మధ్య తుల లగ్నంలో బాల బింబ ప్రతిష్ఠ, బాలాలయ సంప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ 3 లక్షల సహాయం..

### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి




శ్రీకాళహస్తి పెన్ పవర్ ఆగస్టు 20 : శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డికండ్రిగ కు చెందిన వెంకటేశ్వర్లు అన్నమయ్య జిల్లా పుల్లంపేట నందు యాక్సిడెంట్లో గాయపడి రుయా హాస్పిటల్లో చికిత్స పొందుతు మరణించారు ఈ రోజు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ శ్రీకాళహస్తి నందు వారి కుమార్తె బతెమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 3 లక్షల రూపాయల చెక్ ను పంపిణీ చేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.

## ప్రపంచ దోమల దినోత్సవం



తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 20 : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గారి కార్యాలయం నుండి డాక్టర్ శైలజ, డి ల్యాబ్ గారి అధ్యక్షతన జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జి కె రూప్ కుమార్ గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి స్థానిక రామకృష్ణ సర్కిల్ మీదుగా దోమల నిర్మూలన అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయం ఆవరణలో మానవహారం నిర్మించి నినాదాలు చేశారు చివరగా డాక్టర్ శైలజ డి ల్యాబ్ గారు దోమల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య భద్రత అనే సంకల్పంతో దోమలు లేని గ్రామం దోమలు లేని నగరం నిర్మాణం కోసం కృషి చేస్తానని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటలో నా వంతు పాత్ర పోషిస్తాను ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డిసిఎస్ డాక్టర్ మురళీకృష్ణ, డిఎస్ఓ డాక్టర్ రెడ్డి ప్రసాదు పిఓ డాక్టర్ మధు మరియు ఇతర వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, డిఎంహెచ్ఓ కార్యాలయం సిబ్బంది, ఎస్ఎంఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు మరియు స్థానిక నర్సింగ్ కళాశాల నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీఎస్సీఎల్ సోలార్‌కు కేటాయించిన భూములను పరిశీలించిన జేసి విష్ణు చరణ్



గడివేముల, పెన్ పవర్ ఆగస్టు 20 : గడివేముల మండలం గని గ్రామం నందు గతములో సర్వే నెం. 748ఎలో 599.60 ఎకరాల భూమి ఏపీ ఎస్సీఎస్ఎల్ సోలార్ వారికి కేటాయించడం జరిగింది. ఈ భూమిని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేటాయించిన భూములు మ్యాపులను, వాటి సరిహద్దులను పరిశీలించారు. సోలార్ కు కేటాయించిన భూమికి సంబంధించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వి.ఆర్.ఓ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు







తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 20 : కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు బుధవారం రాత్రి పూర్ణాహుతితో ఘనంగా ముగియనున్నాయి. ఉదయం 5 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాల సేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం వేద ఘోష, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్ల మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, గరుడాళ్వారుకు, పరివార దేవతలకు పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం 5.30 గంటలకు తిరువీధి ఉత్సవం, యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ సురేష్ ఆలయ అర్చకులు, విశేష షంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం



అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 20 : అనంతపురం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము నందు జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దోమ కాటు ద్వారా పరాన జీవులు మానవులకు మలేరియా వ్యాధిని వ్యాపింప చేస్తాయి అని ప్రపంచానికి తెలియజేసిన సర్ రోనాల్డ్ రాస్ గురించి స్మరించుకున్నారు. రాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సర్ రోనాల్డ్ రాస్ మే 13, 1857 వ సంవత్సరంలో మన భారతదేశంలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరా నందు జన్మించారు. ఆయన తండ్రి క్యాంబెల్ రాస్ బ్రిటిష్ ఆర్మీలో జనరల్‌గా పనిచేసేవారు. ప్రాథమిక, మాధ్యమిక విద్య భారత్‌లోనే జరిగినది. తండ్రి వైద్య విద్యను అభ్యసించుట కొరకు లండనుకు పంపించడం జరిగినది.

య విద్య అనంతరం భారతదేశంలోని అనేక ప్రాంతాలలో దాదాపు వైద్యశాస్త్రంలో 25 సంవత్సరాలు పనిచేశారు. సికింద్రాబాద్ లోని మిలిటరీ పాఠశాల యందు పనిచేసే సమయంలో ఆడ అనాఫిలస్ ఆడ దోమ కాటు ద్వారా వాటిలోని పరాన జీవుల వల్ల మలేరియా వ్యాధి మానవులలో ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని ఆయన కనుగొన్నారు. అందుకు గుర్తుగా ఆగస్టు 20వ తేదీన ప్రతి సంవత్సరం ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకొనుచున్నాము. ఈ ఆవిష్కరణకు గాను సర్ రోనాల్డ్ రాసుకు 1902 వ సంవత్సరంలో వైద్యశాస్త్రంలో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతి పొందారు. ఆయన కృషి వలన మలేరియాకు చికిత్స కనుగొని మరణాలను గణనీయంగా తగ్గించ గలుగుతున్నామని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ నందు దోమల ఉధృతి పెరిగి మలేరియా డెంగీ చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అందరూ దోమల పుట్టుక, పెరుగుదల వాటి వల్ల వచ్చే జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారు వ్యాధులకు గురి కాకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, ఇంచార్జ్ డెమో త్యాగరాజు, డాక్టర్ సురేంద్ర రెడ్డి, హెచ్ఈఈఓ నాగరాజు, డిప్యూటీ హెచ్ఈవో గంగాధర్, మలేరియా కార్యాలయం విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య, అబ్దుల్ మునాఫ్, రమేష్,సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి, రమేష్, రాఘవేంద్రారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రికి వినతి పత్రం : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



న్యూఢిల్లీ పెన్ పవర్ ఆగస్టు 20 : న్యూఢిల్లీలో బుధవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గారు కేంద్ర రైల్వే మరియు జలశక్తి శాఖ సహాయ మంత్రివర్యులు వీరన్న సోమన్నని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రెండు ప్రధాన అంశాలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.

**రైతుల భూములపై ప్రతిపాదిత రైల్వే ట్రాక్ సమస్య :** అనంతపురం జిల్లా గుంతకల్లు మండలంలోని దొనుముక్కల, తిమ్మాపురం, కోనకొండల, జి.కొట్టల గ్రామాల రైతులు ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణంతో భూములు కోల్పోయారని, ఇప్పుడు ప్రతిపాదిత రైల్వే ట్రాక్ వారి పంట పొలాల మీదుగా వెళ్ళితే జీవనోపాధి దెబ్బతింటుందని ఎంపీ వివరించారు. రైల్వే ట్రాక్ మార్గాన్ని పునరాలోచించి, రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

**నర్సాపురం–ధర్మవరం ఎక్స్‌ప్రెస్ (17247/17248) రైలు పొడిగింపు :** ప్రస్తుతానికి ఈ రైలు ధర్మవరం వరకు మాత్రమే నడుస్తుందని, గుంతకల్లు వరకు పొడిగిస్తే అనంతపురం, గుంతకల్లు ప్రజలకు సులభ కనెక్టివిటీ కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ పొడిగింపు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు లాభపడటమే కాకుండా, ప్రాంతీయ వాణిజ్యం, పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. ధర్మవరం–గుంతకల్లు మధ్య ఇప్పటికే డబుల్ లైన్ ఎలక్ట్రిఫైడ్ ట్రాక్ ఉండటంతో సాంకేతికంగా కూడా ఇది సాధ్యమేనని తెలియజేశారు. అలాగే హైదరాబాద్(కాచిగూడ) నుండి బెంగళూరు (యశ్వంతపూర్) వెళ్లే 20703/20704 వందే భరత్ రైలుకి హిందూపురం రైల్వే స్టేషన్ నందు హాల్టు కల్పించినందుకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నకి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతపురం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్య లను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి ఎంపీకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత కె.సి.హరి, సర్పంచ్ శ్రీరాములు, ఓబులేసు పాల్గొన్నారు.

## అన్ని మండలాల్లో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లు..

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

### 60 రోజుల్లో నిర్మాణాలు పూర్తి, 90 రోజుల్లో నిర్వహణలోకి రావాలి



కడప, పెన్ పవర్ ఆగస్టు 20 : జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్.. 90 రోజుల్లోనే జిల్లాలోని అన్ని మండలాల్లో అమలులోకి రానున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల ప్రణాళిక, డిజైన్ల గురించి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ వారు రూపొందించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణాల డిజైన్లను పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్ తో ఉండాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే.. కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి 60 రోజుల్లో సివిల్ వర్క్ పూర్తి చేసి, మరో 15 రోజుల్లో అన్ని రకాల పరికారాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం 90 రోజుల్లోపే పూర్తి చేసి.. కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, డీఈవో శంషుద్దిన్, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, హౌసింగ్ పీడి రాజా రత్నం, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యస్‌సి, యస్‌టి చట్టంపై అవగాహన సదస్సు



కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 20 : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి .లీలా వెంకట శేషాద్రి సూచనల మేరకు ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రధాన అధ్యాపకురాలు డాక్టర్ ఇందిరా ప్రశాంతి గారి అధ్యక్షతన పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ లపై అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎ.సి చీఫ్ డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ శివరామచంద్రరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఎస్సీ ,ఎస్టీల హక్కులను కాపాడడంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు శాఖ ,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు .లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం. ఇందిరా శాంతి మాట్లాడుతూ కళాశాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కులం పేరుతో దూషించడం అలాంటివి చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు వెంకటస్వామి, ఆర్ కామ్లి నాయక్, జి .హేమంత్, రోషన్న తదితరులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పైన అవగాహన కల్పించారు.

## వన సంరక్షణ సమితి ఏర్పాటు చర్యలు : కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్








శ్రీకాళహస్తి, పెన్ పవర్ ఆగస్టు 20 : పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం శ్రీకాళహస్తి మండలం ఇనగనూరు రెవెన్యు గ్రామంలోని సింహాచలం కండ్రిగ గ్రామస్తులతో భూ సమస్య పరిష్కారం కొరకు నిర్వహించిన సమావేశం లో స్థానిక ఎం.ఎల్.ఏ బొజ్జల సుదీర్ రెడ్డి, డి.ఎఫ్.ఓ వివేక్, శ్రీ కాళహస్తి ఆర్.డి.ఓ భానుప్రకాష్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం ఇనగనూరు రెవెన్యూ గ్రామం సింహాచలం కండ్రిగ హ్యాబిటేషన్ లో తరతరాలుగా వస్తున్నటువంటి భూసమస్య మీద తగు పరిష్కారం తీసుకురావడం కోసం శాసనసభ్యులు బొజ్జల సుదీర్ రెడ్డి, డిఎఫ్ఓతో కలిసి సింహాచలం కండ్రిగ గ్రామస్తులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని, సమస్యను పరిష్కరించడం కోసం చర్చించడం జరిగిందని తెలిపారు. సుమారుగా 55 సంవత్సరాల నుంచి ఈ భూ సమస్య ఉందని, 1970 లో వీరందరికీ రిజర్వ్ ఫారెస్ట్ లో ముందుగా పట్టాలు ఇవ్వడం జరిగిందని, మళ్ళీ 1978 లోఅప్పుడున్నటువంటి కలెక్టర్ గారు ఆ పట్టాలను క్యాన్సిల్ చేయడం జరిగిందని, మరొకసారి 1998 లో 98 కుటుంబాలకు 130 ఎకరాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని, కాలక్రమేణా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అవి క్యాన్సిల్ చేయమని 2008 లో కలెక్టర్ గారికి రాయడం జరిగిందని తెలిపారు. 2014 లో కూడా హైకోర్టు వాటిని రిజర్వ్ ఫారెస్ట్ భూమి అని గుర్తించడం జరిగిందన్నారు. కానీ ఈ పట్టాలు డికెటి పట్టాలు క్యాన్సిల్ అవ్వకపోవడం వలన ఇక్కడ తరచుగా అక్కడున్నటువంటి సింహాచలం కండ్రిగ గ్రామస్తులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మధ్య కూడా సమస్యలు వస్తూ ఉండేవని, దీనికి పరిష్కరించుట కోసం అక్కడున్నటువంటి బడుగు బలహీన వర్గానికి చెందినటువంటి ఎస్సీ కుటుంబాలకు న్యాయం చేయడం కోసం ఈరోజు ఎమ్మెల్యే గారు నేను వారిని కలవడం జరిగిందని తెలిపారు. ఇన్ని రోజులు వాళ్ళ భూమి అనుకొని రిజర్వ్ ఫారెస్ట్ లో అప్పుడు 1998 లో ఇచ్చినటువంటి పట్టాని, అది రిజర్వ్ ఫారెస్ట్ గా గుర్తిస్తూ దాంట్లో వనసంరక్షణ సమితి (విఎస్ఎస్) పతాకాన్ని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, గ్రామస్తుల ద్వారా ప్లాంటేషన్ చేయించి, దానినుండి వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం మరియు గ్రామస్తులు పంచుకునే విధంగా వనసంరక్షణ సమితిని ఏర్పాటు చేయాలని డిఎఫ్ఓ గారిని ఆదేశించడం జరిగిందని తెలిపారు. వారందరినీ గమనిస్తే ఎవరు కూడా సెంటు భూమి లేనటువంటి నిరుపేదలని, ఎం ఎల్ ఏ గారి అభ్యర్ధన మేరకు ఈ 90 కుటుంబాలకు మూడు నెలల లోపు దగ్గరలో ఉన్న మంచి భూమిని గుర్తించి అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు పరిష్కార మార్గాలకు ప్రజలు అంగీకరించి హర్షం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 5 దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరు కలిసి పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడం జరిగిందని తెలిపారు. గొల్లపల్లిలో ఇలాంటి సమస్య ఉందని ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో రానున్న పక్షం రోజుల్లో అక్కడికి వెళ్లి పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ శాఖ భూములను కాపాడుతూ పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. శ్రీ కాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు సింహాచలం కండ్రిగ, గొల్లపల్లి పంచాయతీ, బివి పురం లో ఉన్న అటవీ భూములు గురించి చర్చించుకోవడం జరిగిందని, గత 5 దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యను ఈ రోజు అధికారులు, ప్రజల సమక్ష్యంలో మాట్లాడి పరిష్కార దిశకు తీసుకురావడమ చాలా ఆనందమని తెలిపారు. ఇటీవల ఒక పత్రికలో దీని గురించి కథనం వచ్చింది, దీనిలో కొందరు రాజకీయ నాయకులు భూములు అక్రమంగా పొందారని ఆరోపించారు.అవంతా అవాస్తవమని, దీనికి ప్రతిస్పందనగా, గ్రామస్తులు కలెక్టర్ మరియు ఇతర అధికారులను కలిసి చర్చల అనంతరం, ఒక పరిష్కారం కనుగొనబడిందని తెలిపారు. ఫారెస్ట్ ఇంక్రిమెంట్ స్కీమ్ ద్వారా ఈ అటవీ భూమిలో యుకలిప్టస్ మొక్కలు నాటి 3,4 సంవత్సరాల తర్వాత సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 20 నుండి 50 వేలు ఆదాయం వస్తుందిని, అంతేకాకుండా, భూమి కోల్పోయిన వారికి తిరిగి వేరే భూమిని గుర్తించి ఇస్తామని తెలిపారు. ఈ పరిష్కారం వల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్, అటవీ, రెవెన్యు, అధికారులు,స్థానిక నాయకులు, సింహాచలం కండ్రిగ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠకు తెరదించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం

### చమర్తిని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించిన చంద్రబాబు



**ఒంటిమిట్ట పెన్ పవర్ ఆగస్టు 20 :** ప్రస్తుతం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న చమర్తి జగన్ మోహన్ రాజు. ఇటీవల ఒంటి మిట్ట జడ్పిటిసి గెలుపు అనంతరం ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు. ఓ సామాన్య కార్యకర్తకు పట్టాభిషేకం అంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు గార్లకు కృతజ్ఞతలు తెలిపిన చమర్తి అభిమానులు.


## సెప్టెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్





**కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 20 :** జిల్లా స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు మరియు బ్యాంక్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారుల తో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు మరియు మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను సెప్టెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. కోర్టు మానిటరింగ్ పోలీసు లను కోర్టులలో ఉన్న కేసులను మానిటరింగ్ చేసుకొని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లా పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి భక్తులకు అందుబాటులోకి స్వామి పుష్కరిణి





**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 20 :** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఒక నెల ముందుగా నిర్వహించే స్వామివారి పుష్కరిణి మరమ్మతు పనులు పూర్తయి కొత్త హంగులతో తీర్చిదిద్దబడిన స్వామి పుష్కరిణి బుధవారం నుండి భక్తులకు అందుబాటులోకి వచ్చింది. కాగా ఈ మరమ్మతు పనులు టీటీడీ జూలై 20 తేదిన ప్రారంభించిన విషయం విదితమే. ఇందులో భాగంగా స్వామి పుష్కరిణిలోని పాత నీటిని తొలగించి, నీటి అడుగ భాగంలో పేరుకున్న ఇసుకను, పాచిని తొలగించడానికి వాటర్‌వర్క్స్ విభాగంలోని దాదాపు 100మంది కార్మికులు రేయింబవళ్లు కష్టపడి స్వామి పుష్కరిణి శుద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అంతేకాకుండా స్వామి పుష్కరిణి మెట్లకు ఆకర్షణీయమైన రంగులు (పెయింటింగ్) అద్దకంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటి లీటర్ల నీటితో స్వామి పుష్కరిణి నింపి మరమ్మతు పనులు పూర్తిచేశారు. అయితే స్వామి పుష్కరిణి మరమ్మతు పనుల నేపథ్యంలో ప్రతిరోజూ నిర్వహించే పష్కరిణి హారతిని టీటీడీ నిలిపివేసింది. అదే విధంగా భక్తులను కూడా ఒక నెల రోజులపాటు స్వామి పుష్కరిణిలోనికి అనుమతించలేదు. బుధవారం నుండి భక్తులను పుష్కరిణీలో అనుమతించారు.

## నియోజవర్గంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశ కల్పనే లక్ష్యం



**పూతలపట్టు పెన్ పవర్, ఆగస్టు 20 :** పూతలపట్టు నియోజకవర్గంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు అందనున్నాయని ఎమ్మెల్యే మురళీమోహన్ పేర్కొన్నారు. పూతలపట్టు మండలం, పేటమిట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను పూతలపట్టు శాసనసభ్యులు గౌ.డాక్టర్ కలికిరి మురళీ మోహన్ ప్రారంభించారు. బుధవారం ఆంధ్రప్రదేశ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేటమిట్ట అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు నిర్వహించిన జాబ్ మేళా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్‌ని స్థానిక నాయకులు, అమరరాజా ప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు దుశ్శాలువలు, పూలమాలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గారు జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాబ్ మేళాలో పాల్గొనే కంపెనీ ప్రతినిధులతో ఎమ్మెల్యే గారు మాట్లాడి విద్య, నైపుణ్యం తగినట్టు ఉద్యోగం కల్పించాలని వివిధ కంపెనీల ప్రతినిధులకు సూచించారు. ఈ జాబ్ మేళలో ఎంపికైన యువతే యువకులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి వివిధ కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తూనే మరొ వైపు జాబ్ మేళాలను నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని చదువుకున్న యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జాబ్ మేళాలో ఉద్యోగం పొందని నిరుద్యోగులకు కోసం త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కల్పించి జాబ్ మేళాను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఆగస్టు 10, 2025న ముందస్తు స్క్రీనింగ్ మరియు రిజిస్ట్రేషన్ పూర్తయిందని, ఆగస్టు 12న న ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని, ఈ జాబ్ మేళాలో 25కి పైగా కంపెనీలు పాల్గొన్నాయి 1250కి పైగా ఖాళీలు వివిధ అర్హతలతో ఉన్న అభ్యర్థుల కోసం అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ మరియు పీజీ చదివిన వారు అర్హులని, ఉద్యోగం పొందిన వారికి




రూ.13,000 నుండి రూ.41,000వరకువేతనంఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణ భూషణ రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్ పి ధరణి నాయుడు, తవణంపల్లి మండలం అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాలెం మార్కెట్ డైరెక్టర్ గురుస్వామి, పేటమిట్ట గ్రామ సర్పంచ్ గల్లా రాధాకృష్ణ నాయుడు మరియు అమర్ రాజా ప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా న్యూఢిల్లీలో....



**న్యూఢిల్లీ పెన్ పవర్ ఆగస్టు 20 :** న్యూఢిల్లీలో బుధవారం కేంద్ర గ్రామీణాభి వృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని గౌరవ రాష్ట్ర ఆర్థిక&ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## "గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం" భవనం శంకుస్థాపన చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**శ్రీశైలం పెన్ పవర్ ఆగస్టు 20 :** ఈ భవనం నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.100 లక్షల నిధులను కేటాయించింది. నిర్మాణానికి కావలసిన నిధులు డీఏ-జగ్వే ద్వారా సమకూర్చబడ్డాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మరియు ఎమ్మెల్యే జయ సూర్య పాల్గొని... గిరిజనుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడిసంధ్యారాణి మాట్లాడుతూ "గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం" గిరిజన సమాజానికి ఒక పెద్ద వరమవుతుంది. ఈ కేంద్రం పూర్తవుతే.. శ్రీశైలం మరియు పరిసర ప్రాంతాల గిరిజన సమాజానికి సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో కొత్త దిశ లభిస్తుంది. గిరిజనులు ఉత్పత్తి చేసే వ్యవసాయ పంటలు, వనరులు, వనజన్య ఉత్పత్తులు, హస్తకళలు మరియు చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు చేరవేసే వేదికగా ఇది పనిచేస్తుంది. గిరిజనులు మధ్యవర్తుల అవలంబన లేకుండా తగిన ధరకు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కలుగుతుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, గిరిజన యువతకు వ్యాపార అవకాశాలు కూడా లభిస్తాయి. భవిష్యత్తులో ఇలాంటి కేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో స్థాపించి, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకొని చెంచులు అందరు అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "పల్లెకు పోదాం" 80 మంది స్పెషల్స్ ఆఫీసర్ల నియామకం



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 20 :** గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారం నుండి "పల్లెకు పోదాం"వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, గ్రామాలను బాగు చేయాలన్న సత్సంకల్పంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహణపై 80 మంది పల్లెకు పోదాం స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలలో ఒకసారి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఇందుకోసం 80 మంది జిల్లా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ పేర్కొన్నారు. ముందు రోజు రాత్రి మాత్రమే ఏ గ్రామానికి వెళ్లాలి అనే సమాచారాన్ని అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.. ఉదయం 8:30 కు గ్రామానికి చేరుకొని ఆ గ్రామానికి సంబంధించిన పాఠశాలలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.. పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయి, అర్హులు ఎవరైనా మిస్ అవుతున్నారా, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు హాస్పిటల్, హాస్టల్ తదితర ప్రభుత్వ సంస్థలు ఎలా పనిచేస్తున్నాయి, తాగునీరు పరీక్షిస్తున్నారా, సక్రమంగా సరఫరా అవుతోందా, ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇళ్ళ నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి, రోడ్లు సదుపాయం, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి తదితర అన్ని అంశాలు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆ మేరకు అన్ని శాఖలకు సంబంధించి చెక్ లిస్ట్ లాగా ప్రొఫార్మాలు తయారు చేశామని, ఆయా గ్రామాల్లో ఉన్న సమగ్రమైన పరిస్థితులన్నీ ఆ ప్రొఫార్మాలో పొందుపరచాల్సి ఉంటుందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రొఫార్మా లను సాఫ్ట్వేర్ లో రూపొందించామని, గ్రామాలను విజిట్ చేసిన తర్వాత ఇందులో వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. తదుపరి ఈ సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ద్వారా తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి నెలా 80 గ్రామాల చొప్పున ఆరు నెలలకు జిల్లాలోని అన్ని గ్రామాలను విజిట్ చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామని కలెక్టర్ తెలిపారు.. పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ తయారవుతుందని, ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఎంపీడీవోలు తమ తమ టీములతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా గ్రామాలకు మంచి చేయాలన్న సంకల్పంతో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జెడ్పి సిఈఓ నాసర రెడ్డి , డి టి సి శాంత కుమారి , పిడి హౌసింగ్ చిరంజీవి, డిపిఓ భాస్కర్, ఎస్ఈఆర్‌డబ్ల్యూఎస్ నాగేశ్వరరావు, ఎస్ఈపిఆర్ మద్దన్న, సిపిఓ, జెడి అగ్రికల్చర్,8 తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఘన విజయం సాధించిన వారిని అభినందించిన సీఎం

### కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి పెన్ పవర్ ఆగస్టు 20 :** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఘన విజయం సాధించిన లతారెడ్డి, ముద్దు కృష్ణారెడ్డికి సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నేటి ఈ ఉపఎన్నికల విజయం రాబోయే ఎన్నో గెలుపులకు తొలిఅడుగు...మొదటి గెలుపు. నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేసి ఉపఎన్నికల్లో పార్టీని విజయతీరానికి చేర్చారు...ఇందుకు మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తున్నా. పులివెందులలో అద్భుతంగా పని చేసి విజయం సాధించారు...ఇది ప్రజాస్వామ్య విజయం. ప్రజలకు ఒక నమ్మకాన్ని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇస్తే ఇటువంటి ఫలితాలే వస్తాయి. కష్టపడాలి, సమిష్టిగా పని చేయాలి, మార్పు చూపించాలి. పులివెందుల కార్యకర్తలకు నేను ఎప్పుడూ అండగా ఉంటా... కాపాడుకుంటా. పులివెందులలో వైసీపీపై స్థానిక ప్రజలు విసిగి పోయారు. మీరు కష్టపడి పనిచేయాలి, రానున్న రోజుల్లో వచ్చే ప్రతి ఎన్నికలోనూ మనం గెలవాలి. మనం ఢీ అంటే ఢీ అందాం... ప్రజాస్వామ్యయుతంగా ఉందాం...ఎక్కడా అహంకారం వద్దు. నేతలంతా ఐక్యంగా ఉండాలి. గతంలో కడప ఎమ్మెల్సీ గెలిచాం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలిచాం, ఇప్పుడు జడ్పీటీసీ ఉపఎన్నికల్లో గెలిచాం. మొన్నటి ఉపఎన్నికల్లో మీ కష్టం, సమర్థవంతమైన నాయకత్వం, చక్కటి రాజకీయ వ్యూహం ముందు వైసీపీ అరాచకం, రౌడీయిజం ఓడిపోయింది. జగన్ పాపాలే ఆ పార్టీకి శాపాలుగా మారి 11 సీట్లకు పరిమితమయ్యారు. ఇక ఏ వర్గం ప్రజలు, ప్రాంత ప్రజలు ఆ పార్టీని, నాయకత్వాన్ని విశ్వసించరు. మనకు 164 సీట్లు వచ్చాయి, ఇక తీరుగులేదు అని అహంకారం మనలో వస్తే మాత్రం ప్రజలు సహించరు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు గుర్తు పెట్టు కోవాలి. ప్రజలిచ్చిన గెలుపు బాధ్యతను పెంచాలి..నాయకత్వం అనేది నమ్మకాన్ని పెంచాలి. నాయకులు కూడా కార్యకర్తకు అర్ధరాత్రి సమస్య వచ్చినా స్పందించేలా



పని చేయాలి. పులివెందులలో ఇక అరాచకానికి తావులేదు. కార్యకర్తల భద్రత విషయంలో రాజీలేదు. ఈ సమావేశంలో మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సవిత, బీసీ జనార్థన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, పుత్తా చైతన్య రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి, జమ్మలమడుగు ఎమ్మెల్యే భూపేష్ రెడ్డి, బద్వేల్ నేత రితేష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రాజు, కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, డీసీఎంఎస్ ఛైర్మన్ జయప్రకాశ్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "పల్లెకు పోదాం" 80 మంది స్పెషల్స్ ఆఫీసర్ల నియామకం



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 20 :** గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారం నుండి "పల్లెకు పోదాం"వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, గ్రామాలను బాగు చేయాలన్న సత్సంకల్పంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహణపై 80 మంది పల్లెకు పోదాం స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలలో ఒకసారి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఇందుకోసం 80 మంది జిల్లా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ పేర్కొన్నారు. ముందు రోజు రాత్రి మాత్రమే ఏ గ్రామానికి వెళ్లాలి అనే సమాచారాన్ని అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.. ఉదయం 8:30 కు గ్రామానికి చేరుకొని ఆ గ్రామానికి సంబంధించిన పాఠశాలలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.. పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయి, అర్హులు ఎవరైనా మిస్ అవుతున్నారా, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు హాస్పిటల్, హాస్టల్ తదితర ప్రభుత్వ సంస్థలు ఎలా పనిచేస్తున్నాయి, తాగునీరు పరీక్షిస్తున్నారా, సక్రమంగా సరఫరా అవుతోందా, ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇళ్ళ నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి, రోడ్లు సదుపాయం, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి తదితర అన్ని అంశాలు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆ మేరకు అన్ని శాఖలకు సంబంధించి చెక్ లిస్ట్ లాగా ప్రొఫార్మాలు తయారు చేశామని, ఆయా గ్రామాల్లో ఉన్న సమగ్రమైన పరిస్థితులన్నీ ఆ ప్రొఫార్మాలో పొందుపరచాల్సి ఉంటుందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రొఫార్మా లను సాఫ్ట్వేర్ లో రూపొందించామని, గ్రామాలను విజిట్ చేసిన తర్వాత ఇందులో వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. తదుపరి ఈ సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ద్వారా తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి నెలా 80 గ్రామాల చొప్పున ఆరు నెలలకు జిల్లాలోని అన్ని గ్రామాలను విజిట్ చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామని కలెక్టర్ తెలిపారు.. పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ తయారవుతుందని, ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఎంపీడీవోలు తమ తమ టీములతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా గ్రామాలకు మంచి చేయాలన్న సంకల్పంతో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జెడ్పి సిఈఓ నాసర రెడ్డి, డిటిసి శాంత కుమారి, పిడి హౌసింగ్ చిరంజీవి, డిపిఓ భాస్కర్, ఎస్ఈఆర్‌డబ్ల్యూఎస్ నాగేశ్వరరావు, ఎస్ఈపిఆర్ మద్దన్న, సిపిఓ, జెడి అగ్రికల్చర్, 8 తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు చిన్నారుల మృతి హృదయాన్ని విషాదంతో నింపింది

### - రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్

**కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 20 :** ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు మరణించడం హృదయం విషాదంతో నిండిపోయిందని తల్లిదండ్రుల శోకం వర్ణించలేనిదని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో జరిగిన ఘటనకు మనసెంతో ఆవేదనతో నిండిపోయింది అని అన్నారు. ఆ చిన్నారుల ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని సంతాపం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలోని చిగిలి గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు శశికుమార్, సాయి, సాయి కిరణ్, భీమ, వీరేంద్ర, మెహబూబ్‌లు నీటి ట్యాంక్ వద్ద ఆడుకుంటూ మునిగి ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. అతి పిన్న వయసులోనే భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉన్న ఈ చిన్నారుల మృతి కుటుంబాలకు భరించలేని దుఃఖాన్ని మిగిల్చిందని ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూ ఆయన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్, కర్నూలును సందర్శించిన న్యాయమూర్తి



**కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 20 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు ఈ రోజు అనగా 20-08-2025 న కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్‌ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడ ఉన్న ఇద్దరు పిల్లలను అడిగి వారికి న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## " జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ "





**కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 20 :** కర్నూలు, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి గారు జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలులలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధిలకు అందించే ఆహారాన్ని,రేషన్‌ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయ వాది శివరాం ఖైదీలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సక్రమంగా జరిగేలా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలి

### అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 20 :** జిల్లాలో యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా తహసీల్దార్‌లు చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో రెవిన్యూ అధికారుల సమావేశంలో యూరియా పంపిణీపై జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ మండలాలలో రైతు సేవా కేంద్రాలలో,పాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలు) ప్రైవేటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.. ప్రైవేటు దుకాణాలలో రెవెన్యూ సిబ్బందిని ఉంచి, రైతులకు యూరియా అధిక ధరలకు కాకుండా నిబంధనల మేరకు ఉన్న ధర లకు మాత్రమే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే లింకేజీ పెట్టి, ఇవి కొంటేనే యూరియా ఇస్తామన్న వారిపై కేసులు నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా ను బ్లాక్ మార్కెటింగ్, ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారా, ఇతర ప్రాంతాలకు లేదా ఇతర రాష్ట్రాలకు రవాణా చేయబడుతుందా అన్న విషయాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. కౌతాళం, పెద్ద కడుబూరు, హొళగుంద మండలాలలో యూరియా పంపిణీ పై వచ్చిన ప్రతికూల వార్తలపై కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లతో ఆరా తీశారు. ఈ అంశంపై నివేదికను పంపించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

## నేనే లేకపోతే.... ఈ ప్రపంచం ఇంకా ప్రశాంతంగా ఉంటుంది...

### సేకరణ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి... సింధు




Shri.S.Krishna Reddy
REGIONAL DIRECTOR, EDUCATIONAL CELL, A.P&TS

**కడప పెన్ పవర్ ఆగస్టు 20 :** నేనే లేకపోతే..' అనే ఆలోచన వస్తే, ఒక్కటే గుర్తు పెట్టుకోండి. మీరే లేకపోతే ఈ ప్రపంచం ఇంకా ప్రశాంతంగా ఉంటుంది. ఏదీ ఆగదు. పాత నీరు పోతూనే ఉంటుంది. కొత్త నీరు వస్తూనే ఉంటుంది. నువ్వు లేకపోతే ఈ లోకం ఏమీ ఆగిపోదు. పిచ్చి భ్రమల్లో బతకొద్దు. ఒక సిస్టమ్, ఆర్గనైజేషన్, రిలేషన్‌షిప్ ఇలా దేనిలో ఉన్నవారినైనా ఇంకొకరితో రీప్లేస్ చేయొచ్చు. 'నేను లేకపోతే ఈ కంపెనీ.. ఆఫీస్.. ఇల్లు.. రాష్ట్రం.. దేశం.. ఏమైపోతుందో' అని చాలా అనుకుంటారు. ఏం నష్టం లేదు. అన్నీ మామూలుగానే నడుస్తూ ఉంటాయి. మీలో ఉన్న ప్రత్యేక లక్షణం వల్ల జీవితంలో ఈ స్థాయిలో ఉండవచ్చు. మీకున్న అనుభవం, మీరు ఆలోచించే విధానం, మీరు ఆఫీస్‌కు వచ్చినప్పుడు మీతో వచ్చే ఎనర్జీ ఇలా ఎన్నో మంచి లక్షణాలు మీలో ఉండవచ్చు. ఆ విషయంలో మీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు.

అయినా, మీ టైమ్ బాగుండకపోయినా, దగ్గర పడినా అందరూ పక్కన పెడతారు" "ఎన్నో ఏళ్లు పనిచేసిన కంపెనీలో మీ రిటర్మెంట్ రోజున బాగా భావోద్వేగానికి గురవుతూ మాట్లాడుతూ ఉంటారు. అప్పటివరకూ సాధించిన వాటి గురించి చెబుతూ ఉంటారు. కానీ, ఇటు మీ స్పీచ్ నడుస్తుంటే, మీ యాక్సిస్ కార్డును ఇంకొకడు డి-యాక్టివేట్ చేస్తుంటాడు.మరొకడు మీ అఫీషియల్ మెయిల్ ఐడీ పాస్‌వర్డ్ మార్చేస్తాడు. మీకు కాఫీ ఇచ్చే బాయ్ అప్పటికే మీ డెస్క్ ఖాళీ చేసి, అన్నీ మీ కారులో పెట్టేసుంటాడు. మీ సహచర ఉద్యోగులు మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నామని కన్నీళ్లతో చప్పట్లు కొడుతూ ఉంటారు. అదే సమయంలో మీ తర్వాత ఆ కుర్చీలో కూర్చొనేవాడు మీ పక్కనే బాధగా నిలబడి, మీ స్పీచ్ అయిపోగానే ఓ పెగ్ వేద్దామని చూస్తుంటాడు. వీడ్కోలు పార్టీ అయిపోగానే అందరూ మిమ్మల్ని మర్చిపోతారు. ఆ తర్వాత జీవితం అంతా ఇంట్లోనే""ఆఫీస్ నుంచి ఎవరైనా వచ్చి మీ సలహాలు, సూచనలు తీసుకుంటారని ఎదురు చూడొద్దు. ఎవడూ రాడు. ఏదైనా సలహా కావాలంటే చాట్- జీపీటీని అడుగుతాడు. ప్రపంచం ఎంతో వేగంతో పరుగెడుతోంది. కళ్లు మూసి తెరిస్తే అన్నీ మారిపోతాయి. మనం అందరూ మర్చిపోకూడని విషయం ఏంటో తెలుసా? స్టీవ్ జాబ్స్‌ను అతని సొంత కంపెనీలోనే రెండుసార్లు మార్చారు. జీవితమంతా నిరూపించుకుంటూ బతకలేం. మంచి పొజిషన్.. సక్సెస్‌లో ఉన్నప్పుడే అందరికీ గుర్తుంటాం. తర్వాత అందరూ మర్చిపోతారు. 'నేనే లేకపోతే' అని ప్రతి అత్తగారు అనుకుంటుంది. కానీ, కొత్త కోడలు వస్తుంది. ఆమెకంటే ఇల్లు బాగా చూసుకుంటుంది" "ఒకరి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం అనేది అవమానించడం కాదు. మీరు చేయాల్సిన పనులు అక్కడ పూర్తయ్యాయని అర్థం. మిగిలిన జీవితం హాయిగా బతకండి. కొత్త నైపుణ్యాలు నేర్చుకోండి. కొత్త సవాళ్లను ఎదుర్కోండి. మిమ్మల్ని వీరు గౌరవించుకోండి. ఇంకా ఆఫీస్‌ను నెత్తి మీద పెట్టుకుని మోయద్దు. హాలీడేకు వెళ్లండి. మీ పెంపుడు జంతువుతో సరదాగా ఆడుకోండి. పవర్.. మనీ.. సక్సెస్.. జీవితాంతం ఉండవు. అవి ఉన్నప్పుడు లేనప్పుడూ బతకడం నేర్చుకోవాలి. 'నేనే లేకపోతే..' అనే ఆలోచన వస్తే, ఒక్కటే గుర్తు పెట్టుకోండి. మీరే లేకపోతే ఈ ప్రపంచం ఇంకా ప్రశాంతంగా ఉంటుంది. ఏదీ ఆగదు పాత నీరు పోతూనే ఉంటుంది. కొత్త నీరు భర్తీ చేస్తూనే ఉంటుంది. జస్ట్, ఎ లైఫ్, ఇట్ హేపెన్స్..!!

మానస సరోవరం




అమెరికన్ రచయితలు కొందరు మూడు రకాలైన ధ్యాన పద్ధతుల గురించి వ్రాశారు.మంత్ర ధ్యానం, శ్వాస ధ్యానం, భక్తి ధ్యానం.ఇవన్నీ వాటి వాటి పరిధిలో మేధస్సును సానుకూలంగా ప్రభావితం చేసినప్పటికీ, భక్తి ధ్యానం అనేది అత్యధిక ప్రభావవంతమైనదని గుర్తించారు. ఈ వాదనలన్నీ ఆధ్యాత్మిక సత్యాన్వేషణకు వ్యతిరేకం. మన సహజమార్గంలో బోధించే, హృదయం పై ధ్యానం ఒక్కటే సత్యాన్వేషణకు, విలువైన లక్ష్యాన్ని సాధించడానికి ఉపయోగ పడుతుందని నేను బలంగా విశ్వసిస్తున్నాను. ఇది మనలను గర్వపడేలా, సంతోషంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇందులో ప్రయోగము,ప్రయోగకర్త, ప్రయోగం ఫలితము కూడా మనమే కాబట్టి. కనుక మనస్సు నిలిపి ధ్యానంచేస్తే,ఈ జీవిత కాలంలోనే మనం పరిపూర్ణ వ్యక్తులుగా మారగలమని నేను భావిస్తున్నాను.

(ది పవర్ ఆఫ్ పారడాక్స్-దాజీ పార్ట్ 4)

## భరతమాత ముద్దుబిడ్డ రాజీవ్ గాంధీ : తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు



**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 20 :** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు దేశాభివృద్ధికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు భరతమాత ముద్దుబిడ్డ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 1984 నుండి 1989 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా దేశాభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. 40 సంవత్సరాల వయసులో అతి పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా కొనసాగారని చెప్పారు. రాజీవ్ గాంధీ భారతదేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వాటిలో కౌమార బాలికల సాధికారత కోసం రాజీవ్ గాంధీ పథకం, రాజీవ్ గాంధీ మహిళా వికాస్ పరియోజన (%=+వీఎూ%), రాజీవ్ గాంధీ ఈక్విటీ సేవింగ్స్ స్కీమ్, రాజీవ్ గాంధీ సామాజిక భద్రతా పథకం, మరియు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాలని వివరించారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు, ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన వారికి ఆర్థిక సహాయం అందించడానికి ఈ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంట్ (%=+చీ$\times$ణ),% రాజీవ్ గాంధీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్, మరియు ఇతర ప్రాంతీయ పథకాలను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శనం చేసారని కొనియాడారు. నాడు ఆయన తీసుకునన్న నిర్ణయాలు నేటి పాలకులు అనుసరించండం జరుగుతోందని తెలిపారు. రాజీవ్ గాంధీ అణ్వాయుధాలు లేని ప్రపంచం కోసం పరితపించారని అన్నారు. ఆధునిక విజ్ఞానం మనిషి మనుగడకు దోహదపడాలని వినాశనానికి కాదని ప్రపంచానికి చాటాలని అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ తీసుకున్న మొదటి చర్య జనవరి 1985లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. రాజకీయ నాయకులు నీతి నిజాయితీగా పనిచేయాలని ఆనాడే తన నిర్ణయాలతో రాజీవ్ గాంధీ నిరూపించారని తెలిపారు. రాజీవ్ గాంధీ దేశ ప్రధాని గా సైన్స్, టెక్నాలజీ మరియు అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించడం వల్లే నేడు మనదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతోందని వివరించారు. తన తుది శ్వాస వరకు దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ 1986లో భారతదేశం అంతటా ఉన్నత విద్యా కార్యక్రమాలను ఆధునీకరించడానికి, విస్తరించడానికి ఆయన జాతీయ విద్య విధానాన్ని ప్రకటించి దేశంలో అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. 1986లో ఆయన జవహర్ నవోదయ విద్యాలయ వ్యవస్థను స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు పార్థసారథి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, బీసీ సెల్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బైలు గోపి గౌడ్, ఎస్టి విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, మైనారిటీ విభాగం తిరుపతి నగర అధ్యక్షుడు సలీముల్లా, ఎస్సీ విభాగం రాష్ట్ర మాజీ కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### సర్వేకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 20 :** అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లతో పలు రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి వచ్చే అర్జీలలో 80 నుండి 85 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే ఉంటాయన్నారు..ఇందులో ప్రధానంగా రీ సర్వే సమస్యలతో పాటు, సర్వేయర్ లు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, చెప్పకుండా సర్వే చేస్తున్నారని, సర్వే చేసేందుకు డబ్బులు అడుగుతున్నారని సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు..అలాగే ఐవీఆర్ఎస్ లో కూడా ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు..ఇప్పటికే 4,5 సార్లు చెప్పాము, ఇకపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు, పరిష్కారం సంతృప్తిగా ఉందా, ఎండార్స్మెంట్ ఇస్తున్నారా లాంటి అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారన్నారు.. ఆర్డీఓ, కర్నూలు కార్యాలయం, సి.బెళగల్, గోనెగండ్ల, కోడుమూరు తహశీల్దార్ ల కార్యాలయాల పై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందన్నారు.. ఈ విధంగా ఎందుకు నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చింది అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆడిట్ చేసే సమయంలో ఎండార్స్మెంట్ ఇవ్వకుండా అర్జీలను క్లోజ్ చేసినట్లు గమనిస్తే, వారిపై నివేదిక పంపాలని, తదనుగుణంగా మండలాల్లో సోమవారం రోజున నిర్వహించే గ్రీవెన్స్ లో యావరేజ్ గా 2, 3 అర్జీలు వస్తాయని, వాటిని ఆన్లైన్ లో రిజిస్టర్ చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వకుండా ఉంటే ఎలా అని కలెక్టర్ తహసిల్దార్ లను ప్రశ్నించారు?? వచ్చే వారం నుండి ఐవిఆర్ఎస్‌లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

ఇప్పటినుండి ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమం గురించి ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ వేయించాలన్నారు.. అలాగే పత్రికా ప్రకటన ద్వారా కూడా తెలియచేయాలన్నారు. ఈ సందర్భంగా అర్జీలకు ఏ విధంగా ఎండార్స్మెంట్‌లు ఇచ్చారు పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోజు అర్జీలకు సంబంధించిన పిటిషన్ దారులను కూడా పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్‌ఓఆర్ అప్పీల్ లకు సంబంధించి గత రెండు నెలలో ఎన్ని అప్పీల్ లు పరిష్కరించారని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆరా తీశారు.

కేవలం 4, 5 కేసులు పరిష్కరిస్తే సరిపోదని, ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించుకుని, ఆర్‌ఓఆర్ హియరింగ్ కేసులు పరిష్కరించాలని నెలకు కనీసం 20 కేసులు పరిష్కరించకపోతే సంబంధిత అర్జీలు పిజిఆర్ఎస్ లో వస్తూనే ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ మెమో లు, జీఓ లు, సర్కులర్ లు, ప్రొసీడింగ్ లు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ ఈటీపిఎస్ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

కోడుమూరు, మంత్రాలయం, పెద్ద కడుబూరు, సి.బెళగల్ మండలాలు చాలా వెనుకబడి ఉన్నారన్నారు.. 10 మందిని కలిపి ఒక టీం గా ఏర్పాటు చేసి ఫైల్స్ అప్లోడ్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు. జాయింట్ ఎల్పీఎం కు సంబంధించి పరిష్కార ప్రక్రియ నిదానంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ అంశం పై సిసిఎల్ఏ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు..ఈ ప్రక్రియ ను డ్రైవ్ మోడ్ లో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించి గవర్నమెంట్ ల్యాండ్ ఎంత, పట్టా భూమి ఎంత, జెన్యూన్ గా ఎన్ని చేయాలి, వాటికి అప్లికేషన్స్ తీసుకున్నారా అన్న విషయాలపై కలెక్టర్ సమీక్షించారు.. చేయాల్సిన కేసులకు సంబంధించి వీఆర్వో, విలేజ్ సర్వేయర్లతో ద్వారా దరఖాస్తులను పెట్టించాలని కలెక్టర్ ఆదేశించారు. సెప్టెంబర్ ఆఖరిలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఇనాం నుండి పట్టాకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ను జాగ్రత్తగా చదివి, జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. పట్టాదారు పాస్ బుక్ లు ఇచ్చే ముందు ప్రతి ఎంట్రీ చెక్ చేసుకున్న తర్వాతే పాస్ బుక్ లను ఇవ్వాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.

చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ఎంట్రీ లు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి హత్య అత్యాచారం లాంటి కేసుల్లో ఉద్యోగం తో పాటు, పెన్షన్, భూమి, ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు.. ఉద్యోగాలు ఇచ్చామని, పెన్షన్లు,ఇంటి స్థలం, భూమి ఇవ్వడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని కలెక్టర్ తహసీల్దార్లు ప్రశ్నించారు.. ఈ అంశాన్ని మానవతా కోణంలో చూడాలని, ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం చేస్తే బాధితులకు నష్టం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించి రెండు రోజులోపు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. అలాగే బాధితులకు ఉద్యోగం ఇచ్చిన తర్వాత కాస్ట్ వెరిఫికేషన్ అంశంలో కూడా జాప్యం చేయకూడదని, కొన్ని శాఖల్లో కాస్ట్ వెరిఫికేషన్ పూర్తి ఐతే తప్ప ఉద్యోగం లో చేర్చుకోరని కలెక్టర్ తెలిపారు..కాబట్టి వెంటనే కాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. 22 ఏ కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు..హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి పట్టాల కొరకు ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఆయా గ్రామాల్లోభూమిని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఇప్పటికే ఉన్న లే ఔట్ లలో ఖాళీగా ఉంటే సరిపోతుందా పరిశీలించాలన్నారు.

అదనంగా కావలసి వస్తే ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని, లేకపోతే ల్యాండ్ ఎక్విజిషన్ కు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను అర్హత కూడా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పత్తికొండ, కర్నూలు డివిజన్ లలో దరఖాస్తు అర్హత ఉండీ, దరఖాస్తు చేసుకొని వారికి ఆన్లైన్లో దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. రెగ్యులరైజేషన్ స్కీం కింద అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని, ఇవి పెండింగ్లో ఉండకూడదని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డిఓ లను ఆదేశించారు. పలు ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి ల్యాండ్ అలియనేషన్ పెండింగ్ లేకుండా భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డిఓ లను ఆదేశించారు.. భూ సేకరణలో అలసత్వం వహించకూడదన్నారు. అదే విధంగా కోర్టు కేసులలో నిర్లక్ష్యం వహించకూడదని, వెంటనే స్పందించి కౌంటర్‌లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్ కి బదులుగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందన్నారు..బదిలీలు జరిగిన నేపథ్యంలో అన్ని చోట్ల బిఎల్ఓ లను నియమించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్వో, ఏఈఆర్ఓలను ఆదేశించారు. అలాగే బిఎల్‌వోల నియామక వివరాలను ఈఆర్ఓ నెట్లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 1200 మంది కంటే ఓటర్లు ఎక్కువగా ఉంటే కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, వాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు...అలాగే పెండింగ్ లో ఉన్న ఫార్మ్స్ ను త్వరితగతిన డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపై దాడిచేసిన వ్యక్తి మామూలోడు కాదు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై షాకింగ్ దాడి జరిగింది. ఆమె అధికారిక నివాసంలో ప్రతి వారం జరుగుతున్న జనసున్వాయి కార్యక్రమం (ప్రజలతో ముఖాముఖి) సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఉదయం 9 గంటల సమయంలో రేఖా గుప్తా తన నివాసంలో ప్రజల సమస్యలు విన్నారు. విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ క్రమంలో 30 సంవత్సరాల వయసున్న రాజేష్ భాయ్ ఖీమ్జీ భాయ్ సకారియా అనే వ్యక్తి వినతిపత్రం ఇచ్చే నెపంతో ముందుకు వచ్చాడు. తన సమస్యలను వివరించిన తర్వాత అకస్మాత్తుగా సీఎం రేఖా గుప్తాపై దాడి చేశాడు. మొదట ఆమె చెంపపై కొట్టడం, తర్వాత జుట్టు పట్టుకుని లాగడం జరిగింది. ఈ అనూహ్య పరిణామంతో అధికారులు, పోలీసులు షాక్‌కు గురయ్యారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుని సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

**దాడి వెనక కారణం**

ప్రాథమిక దర్యాప్తులో రాజేష్ భాయ్ గుజరాత్‌లోని రాజ్ కోట్ కు చెందిన వాడని పోలీసులు గుర్తించారు. అతని బంధువులలో ఒకరు జైలులో ఉన్నారని, అతన్ని విడుదల చేయాలని పిటిషన్‌తో ఢిల్లీకి వచ్చాడని సమాచారం. అతని వద్ద నుండి కోర్టు సంబంధిత పత్రాలు కూడా లభించాయి.

గుజరాత్ మీడియా నివేదికల ప్రకారం రాజేష్ భాయ్ ఒక జంతు ప్రేమికుడు. వీధికుక్కల సమస్యపై కోర్టు తీర్పు వెలువడిన తర్వాత అతను ఢిల్లీకి ప్రయాణించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గతంలో కూడా పలుమార్లు ఢిల్లీకి వెళ్లినట్లు అతని తల్లి తెలిపినట్లు వార్తలు వెలువడ్డాయి. అంతేకాకుండా అతనికి మానసిక సమస్యలు ఉన్నట్లు సమాచారం.

**అధికారుల స్పందన**

ఈ ఘటనపై ఢిల్లీ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రికి తలకు గాయమైందని బీజేపీ వర్గాలు ఆరోపించాయి. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# హైదరాబాద్ లో మళ్లీ 'రియల్' భూమ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం మరోసారి వార్తల్లో నిలిచింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించడానికి సిద్ధమైంది. ఇప్పటికే తుర్కయాంజాల్, బాచుపల్లి వంటి ప్రాంతాల్లోని ప్లాట్ల కోసం నోటిఫికేషన్లు జారీ చేసి, సెప్టెంబర్ 16 నుండి 18 వరకు తొలి విడత వేలం నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈసారి వేలంలో ప్రత్యేకించి కోకాపేటలోని భూములు హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఒక ఎకరం భూమి రూ.100 కోట్లకు పైగా అమ్ముడుపోయిన రికార్డును ఈసారి తిరగరాస్తుందా అన్నది ఇప్పుడు అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.

**తొలి విడతలో 82 ప్లాట్లు**

మొదటి దశలో మొత్తం 82 ప్లాట్లు వేలానికి రానున్నాయి. ఇందులో తుర్కయాంజాల్ లేఅవుట్‌లో 12 ప్లాట్లు, బాచుపల్లి లేఅవుట్‌లో 70 ప్లాట్లు ఉన్నాయి. అలాగే రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని మరికొన్ని ప్లాట్లను కూడా HMDA విక్రయించనుంది. తర్వాతి దశల్లో బైరామల్‌గూడ, పుప్పాలగూడ, చందానగర్, చెంగిచెర్ల, సూరారం, బౌరంపేట్ వంటి కీలకమైన ప్రాంతాల భూములను వేలం వేయనున్నారు.

**కోకాపేట నియోపోలిస్: మళ్ళీ అదే హాట్ డిమాండ్**

గతంలో కోకాపేట నియోపోలిస్‌లో జరిగిన భూముల వేలం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక చదరపు గజం ధర రూ.1 లక్ష వరకు పలకగా, ఒక ఎకరం భూమి ఏకంగా రూ.100 కోట్లకు పైగా అమ్ముడుపోయింది. ఈసారి కూడా కోకాపేటలోని సర్వే నంబర్ 144లో ఉన్న 8,591 గజాలు, సర్వే నంబర్ 146లో ఉన్న 1,400 గజాల భూములకు పెట్టుబడిదారుల నుండి భారీ డిమాండ్ ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందడంతో ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**బేస్ ప్రైస్, అంచనాలు**

మొదటి విడత వేలం కోసం ఒక చదరపు గజానికి రూ.30,000 నుండి రూ.35,000 వరకు బేస్ ప్రైస్ ఉండొచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే కోకాపేట, పుప్పాలగూడ వంటి ప్రధాన ప్రాంతాల్లో ధరలు ఈ బేస్ ప్రైస్ కన్నా అనేక రెట్లు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కార్నర్ ప్లాట్లకు ఎక్కువ పోటీ ఉంటుందని, బిడ్డర్లు భారీగా ధరలు పెంచే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంటున్నారు.

**పెట్టుబడిదారులకు స్వర్ణావకాశం**

ప్రస్తుతం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకున్న నేపథ్యంలో ఈ వేలం పెట్టుబడిదారులకు ఒక మంచి అవకాశంగా నిపుణులు సూచిస్తున్నారు. ఐటీ కారిడార్ విస్తరణ, మెట్రో కనెక్టివిటీ, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన వంటి కారణాల వల్ల కోకాపేట, పుప్పాలగూడ, బాచుపల్లి లాంటి ప్రాంతాలు భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఈ వేలం పాటలు పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు HMDA అధికారులు తెలిపారు, ఇది పారదర్శకతను పెంచుతుంది.

మొత్తంగా ఈసారి కోకాపేట భూముల వేలం గత రికార్డును తిరగరాస్తుందా లేదా అనేది ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వేలం ఫలితాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఈ బిల్లు పాస్ అయితే చంద్రబాబు రేవంత్ సీఎం పదవి పోతుందా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజు ఒక కీలకమైన బిల్లుని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులోని ముఖ్యాంశాలు చూస్తే చాలానే ఉన్నాయి. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉండే సందర్భంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు తమ పదవిని కోల్పోయేలా ఈ బిల్లుని రూపొంచారు ఈ బిల్లుని అనేకమైన నిబంధనలతో రూపొందించారు. అయితే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టడంతోనే మొత్తంగా విపక్షాలు వ్యతిరేకించాయి.

**ఇంతకీ ఏముంది ఆ బిల్లులో :**

ఇది ఒక ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ఇబ్బంది పెట్టే బిల్లు అని విపక్షాలు అంటున్నాయి. ఈ బిల్లు కనుక చట్టం అయితే కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి ఆ మీదట అరెస్టయి నెల రోజులు కస్టడీలో ఉంటే చాలు 31వ రోజున వారు మాజీ అయినట్లే. వారి సమ్మతి లేకపోయినా వారి పదవి ఊడినట్లే. అలా ఆటోమేటిక్ గా పదవి పోయేలా కీలకమైన నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. ఇక కొంతమంది అయితే తాము పదవులకు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం దానికదే వర్తిస్తుంది. దాంతో పదవిని వెంటనే కోల్పోతారు. అందుకే దీనిని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

**ధ్వజమెత్తిన ప్రియాంకా గాంధీ :**

ఇక ఈ బిల్లు కనుక అమలులోకి వస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తన దర్యాప్తు సంస్థలతో అక్రమ అరెస్టులు చేయించి వారిని జైలు పాలు చేస్తే చాలు 31న రోజున పదవి కోల్పోతారు అని విమర్శించారు. ఈ విధంగా విపక్షాల ముఖ్యమంత్రులు మంత్రులను తొలగించే విధంగా ఈ బిల్లు ఉందని ఆమె ఫైర్ అయ్యారు. ఇది ప్రజాస్వామిక మూలాలను దెబ్బ తీసేదిగా ఆమె అభివర్ణించారు.

**విపక్షం మూకుమ్మడిగా :**

ఈ బిల్లుని అసలు ప్రవేశపెట్టే ఆలోచననే ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లు కనుక చట్టం అయితే మాత్రం కార్యనిర్వాహక సంస్థలే జడ్జీ స్థానంలోకి వస్తాయని వారే శిక్ష అమలు చేసే వారుగా మారుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక వారికి అపరిమిత అధికారాలు లభిస్తాయని అదే విధంగా విపక్షంలో ఉండే ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు ఈ నిబంధనలను దుర్వినియోగం చేయవచ్చునని ఆయన విమర్శించారు.

**బాబు రేవంత్ లకు ముప్పేనా :**

ఏపీలో చంద్రబాబు 2023లో అరెస్టు అయ్యారు. ఆయన ఏకంగా 53 రోజుల పాటు జైలులో ఉన్నారు. మరి ఈ బిల్లు ప్రకారం చూస్తే 30 రోజులు జైలులో ఉంటే చాలు ఇక వారి పదవి ఊడినట్లే. ఆ విధంగా చంద్రబాబుకు కూడా ఈ బిల్లు వల్ల ఇబ్బందే అంటున్నారు. అంతే కాదు తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి కూడా గతంలో అరెస్టు అయి చాలా కాలం జైలులో ఉన్నారు. అది కూడా 30 రోజుల పై మాటే. మరి ఆయన సంగతి కూడా ఇంతేనా అని చర్చించుకుంటున్నారు.

**జగన్ సైతం అదే విధంగా :**

ఇక వైసీపీ అధినేత జగన్ గతంలో పదహారు నెలలు ఏకంగా జైలులో ఉన్నారు. ఇక ఆయన మీద కొత్తగా కేసులు పెట్టడానికి కూటమి ప్రభుత్వం చూస్తోంది. ఈ నేపథ్యంలో ముప్పయి రోజులు జైలులో ఉంటే చాలు పదవీ భ్రష్టత్వం అంటే ఇక జగన్ సీఎం అయ్యే చాన్స్ ఉందా లేదా అన్నది మరో చర్చగా ఉంది. మొత్తం మీద చూస్తే ఈ బిల్లు విపక్షాల మీద ప్రయోగించిన అస్త్రంగా కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు తీఎవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

**బీజేపీ కూడా కార్నర్ :**

ఈ రోజు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. రేపటి రోజున విపక్షంలోకి వస్తే అపుడు ఇదే బిల్లు ఆ పార్టీకి కూడా ఇబ్బందిగా మారుతుందని అంటున్నారు. మరి బీజేపీ ఏమి ఆశించి ఈ బిల్లుని తెచ్చిందో తెలియదు కానీ అన్ని పార్టీలు విపక్షంలో వ్యతిరేకిస్తున్నాయి. ద

అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో సైతం దీని మీద చర్చ సాగుతోంది. ఒక వ్యక్తి మీద

కేసు నమోదు అయినపుడు కానీ అతను జైలులో ఉన్నపుడు కానీ నిందితుడు మాత్రమే అవుతారు అన్నది నిపుణులు చెప్పే మాట. నేరం రుజువు అయితే అపుడు అతను నేరస్థుడు అవుతారు. అలా కాకుండా ముందే పదవికి ఎసరు వస్తుందని కలవరపడుతున్నారు. మరి బీజేపీ వ్యూహం ఏమిటి అన్నది అయితే అర్థం కావడం లేదనే అంటున్నారు.

# మరిగిన నూనెపోసి హత్య.. భర్తను అతికిరాతకంగా చంపిన భార్య.. కారణం ఇదే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** సమాజంలో పరిస్థితులు మారాయి. ఒకప్పుడు అత్తింటి వేధింపులు ఎక్కువగా ఉండేవి. ఇవి భరించలేక కొంత మంది కోడళ్లు ఆత్మహత్య చేసుకునేవారు. మరికొంత మందిని అత్తింటివారే హత్య చేసేవారు.. కానీ పరిస్థితులు ఇప్పుడు పూర్తిగా మారాయి.. అత్తింటి చేతిలో భార్యలు మరణిస్తుండేవారు.. నేడు పుట్టింట్లోనే భర్తలు మరణిస్తున్నారు. వివాహేతర సంబంధాలు, భర్త వేధింపులు కారణం ఏదైనా కావచ్చు.. కానీ ఘటనలు మాత్రం ఒకేలా కనిపిస్తున్నాయ. వేధింపులు సైతం మారాయి. భర్తను అతి కిరాతకంగా హత్య చేస్తున్నారు భార్యలు..

**చెన్నైనగరంలో ఘటన**

చెన్నై నగరంలోని కొళత్తూర్‌లో కుటుంబ కలహం దారుణమైన హత్యకు దారితీసింది. మద్యం మత్తులో తరచూ గొడవపడే భర్తను భార్య మరిగిన నూనెతో దాడి చేసి హతమార్చింది. లక్ష్మీనగర్‌కు చెందిన ఖాదర్ బాషా (42) కొన్ని సంవత్సరాల క్రితం నిషాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె ఉంది. వివాహానంతరం ఖాదర్ మద్యానికి బానిసై తరచూ ఇంట్లో గొడవలు సృష్టించేవాడు. భార్యతో వాగ్వాదాలు జరిగేవి.. అవి ఒక్కోసారి తీవ్ర రూపం దాల్చేవి. పలు సార్లు బంధువులు మధ్యవర్తిత్వం చేసినా బాషాలో ఎలాంటి మార్పు కనిపించలేదు.


**హత్య జరిగిందిలా..**

ఈ నెల 9న రాత్రి ఖాదర్ మద్యం తాగి ఇంటికి వచ్చి నిషాతో గొడవకు దిగాడు. ఆగ్రహానికి గురైన ఆమె వంటగదిలో మరిగుతున్న నూనె తీసుకచ్చి భర్తపై పోసింది. తీవ్ర గాయాలపాలైన ఖాదర్ కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు అతన్ని స్థానిక హాస్పిటల్ కు తరలించారు. శరీరంపై 60 శాతం వరకు కాలిన గాయాలవడంతో వైద్యులు అత్యవసర చికిత్స అందించారు. అయితే అప్పటికి పరిస్థితి విషమించి మృతి చెందాడు.

**రంగంలోకి పోలీసులు**

సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితురాలు నిషాను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. హత్యకు మద్యం అలవాటు, తరచూ జరిగే గొడవలే కారణమని ఇప్పటికి నిర్ణయించారు. మృతుడు ఖాదర్ బాషా మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఉపరాష్ట్రపతి పోస్టుకు ఫస్ట్ నామినేషన్.. మోడీ తొలిసంతకం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజుజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్రహెూం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తదితరులు ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి రాజ్యసభ సచివాలయానికి వెళ్లి, రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీకి 20 సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. ఆయా పత్రాలపై సీపీ రాధాకృష్ణన్‌ను బలపరుస్తూ ప్రధాని మోడీ తొలి సంతకం చేశారు. ఇతర ఎన్డీయే పక్షాల నేతలు కూడా ఆయనను బలపరుస్తూ సంతకాలు చేశారు. అనంతరం, ఆయా పత్రాలను పరిశీలించిన రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీ.. సీపీ రాధాకృష్ణన్‌తో సంతాలు చేయించుకుని వాటిని స్వీకరించారు. కాగా, ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మరోసారి అభినందించారు. విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరోవైపు, ఉపరాష్ట్రపతి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రేపటితో ముగియనుంది. సెప్టెంబరు 9న పోలింగ్ జరగనుంది. దీనిలో పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో పాటు నామినేట్ అయిన వారు కూడా ఓటు వేయనున్నారు. రహస్య బ్యాలెట్ విధానంలో ఈ పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఎన్డీయే కూటమి తరఫున తమిళనాడుకు చెందిన చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండీ కూటమి తరఫున తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా నామినేట్ అయ్యారు.

ఇదిలావుంటే, 2022, సెప్టెంబరు నుంచి భారత ఉపరాష్ట్రపతిగా వ్యవహరించిన జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికకు

నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లేలా రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని నియమించింది. మరోవైపు.. తెలుగు వారైన సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలంటూ... కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ ముఖ్య నాయకులు తెలుగు ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు వద్ద కూడా.. ఇదే అభ్యర్థనలతో తెలుగు ఎంపీలను కాంగ్రెస్ నాయకులు కలుసుకున్నారు.

# ఒక్కరికీ A కేటగిరి లేదు: పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్.. 8 మంది ఔట్ 12 మంది ఇన్



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ మెన్స్ 2025-2026 సెంట్రల్ కాంట్రాక్టులను లిస్ట్ వచ్చేసింది. మంగళవారం (ఆగస్టు 19) 30 మంది సభ్యుల జాబితాతో కూడిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ పాకిస్థాన్ క్రికెట్ సౌతాఫ్రికా ప్రకటించింది. ఈ కాంట్రాక్ట్ లిస్ట్ లో ఒక్కరు కూడా ఏ కేటగిరిలో లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మూడు విభాగాలలో 30 మంది ఆటగాళ్లకు సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ లో చోటు సంపాదించారు. గత సంవత్సరం 27 మంది ఉండగా.. ఈ ఏడాది మరో ముగ్గురిని అదనంగా చేర్చారు. ఏ కేటగిరీలో ఉన్న బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ డెమోట్ అయ్యారు. మూడు ఫార్మాట్ లలో రెగ్యులర్ ప్లేయర్ కాకపోవడంతో ఈ స్టార్ క్రికెటర్లను బి కేటగిరిలో చేర్చారు.

బి, సి, డి కేటగిరీలో మొత్తం 10 మంది ఆటగాళ్లు ఉన్నారు. 12 మంది కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చగా.. ఎనిమిది ఆటగాళ్లను కాంట్రాక్ట్ లిస్ట్ నుంచి తొలగించారు. ఫాస్ట్ బౌలర్ షహీన్ అఫ్రిది ఒక్కడే కేటగిరీ బి లో తన పేరును నిలుపుకున్నాడు. అబ్రార్ అహ్మద్, హరిస్ రవూఫ్, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, షాదాబ్ ఖాన్ లకు కేటగిరీ సి నుండి కేటగిరీ బి కి ప్రమోషన్ లభించింది. టెస్ట్ కెప్టెన్ షాన్ మసూద్ ను డి కేటగిరిలో చేర్చడం షాకింగ్ కు గురి చేస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కు ముందు షాన్ మసూద్ ను టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పించనున్నట్టు తెలుస్తోంది. 12 మంది ఆటగాళ్లు అహ్మద్ డేనియల్, ఫహీమ్ అష్రఫ్ , హసన్ అలీ , హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మొహమ్మద్ అబ్బాస్, మొహమ్మద్ హరిస్, మొహమ్మద్ నవాజ్, సాహిబ్జాదా ఫర్హాన్, సల్మాన్ మీర్జా, సుఫ్యాన్ మోకిమ్ కొత్తగా కాంట్రాక్ట్ లిస్ట్ లో చోటు సంపాదించారు. మరోవైపు గత సంవత్సరం 27 మంది జాబితా నుండి తొలగించబడిన ఎనిమిది మందిలో అమీర్ జమాల్, హసీబుల్లా, కమ్రాన్ గులాం, మీర్ హంజా, మొహమ్మద్ అలీ, మొహమ్మద్ హురైరా, ముహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ ఉన్నారు.

**2025-26 పాకిస్తాన్ మెన్స్ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్:**

కేటగిరీ బి (10 ప్లేయర్లు): అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ, మహ్మద్ రిజ్వాన్, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, షాదాబ్ ఖాన్ మరియు షాహీన్ షా ఆఫ్రిది

కేటగిరీ సి (10 ఆటగాళ్లు): అబ్దుల్లా షఫీక్, ఫహీమ్ అష్రఫ్, హసన్ నవాజ్, మహ్మద్ హరీస్, మహ్మద్ నవాజ్, నసీమ్ షా, నోమన్ అలీ, సాహిబ్జాదా ఫర్హాన్, సాజిద్ ఖాన్ మరియు సౌద్ షకీల్

కేటగిరీ డి (10 మంది ఆటగాళ్లు): అహ్మద్ డానియాల్, హుస్సేన్ తలత్, ఖుర్రం షాజాద్, ఖుష్దిల్ షా, మహ్మద్ అబ్బాస్, మహ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ వసీం జూనియర్, సల్మాన్ మీర్జా, షాన్ మసూద్ మరియు సుఫ్యాన్ మొకిమ్

# ఆస్ట్రేలియాపై విశ్వరూపం.. అగ్రస్థానానికి సౌతాఫ్రికా స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ బుధవారం (ఆగస్టు 20) ప్రకటించిన ర్యాంకింగ్స్ లో మూడో స్థానంలో ఉన్న ఈ సఫారీ స్పిన్నర్ రెండు స్థానాలు ఎగబాకి టాప్ కు చేరుకోవడం విశేషం. ఆస్ట్రేలియాతో మంగళవారం (ఆగస్టు 19) జరిగిన తొలి వన్డేలో మహరాజ్ 5 వికెట్లతో చెలరేగాడు. 10 ఓవర్లలో 33 పరుగులిచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మార్నస్ లాబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కారీ, ఆరోన్ హార్డీలను తన స్పిన్ మాయాజాలంతో ఔట్ చేశాడు. ఈ మ్యాచ్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్న మహరాజ్.. ఒక రోజు తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో టాప్ కు దూసుకొచ్చాడు. శ్రీలంక స్పిన్నర్ మహీష్ తీక్షణ రెండో స్థానానికి పడిపోయాడు. రెండో స్థానంలో ఉన్న కుల్దీప్ యాదవ్ ర్యాంక్ మూడో స్థానానికి దిగజారింది. జడేజా 9 ర్యాంక్ లో నిలిచాడు. నమీబియా స్పిన్నర్ బెర్నార్డ్ స్కోల్జ్, ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. టీమిండియా ఫాస్ట్ బౌలర్లు మహమ్మద్ షమీ 13, బుమ్రా 14, సిరాజ్ 15వ స్థానంలో కొనసాగుతున్నారు. ఆల్ రౌండర్ విభాగానికి వస్తే జడేజా ఒక్కడే టీమిండియా నుంచి 10 స్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆల్ రౌండర్ ఓమర్జాయ్ అగ్ర స్థానంలో ఉన్నాడు. వన్డే ర్యాంకింగ్స్ విషయానికి వస్తే గిల్ అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. బాబర్ అజామ్ రెండో ర్యాంకు లో ఉన్నాడు. ఇండియా నుంచి శ్రేయాస్ అయ్యర్ ఆరో స్థానంలో ఉన్నాడు. కివీస్ ఆటగాడు మిచెల్, శ్రీలంక కెప్టెన్ అసలంక, ఐర్లాండ్ హ్యారీ టెక్టర్ వరుసగా 3,4,5 ర్యాంక్ లలో నిలిచారు. ఇండియా నుంచి శ్రేయాస్ అయ్యర్ ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ర్యాంక్ లు టాప్-100 లో కూడా లేకపోవడం షాక్ కు గురి చేస్తోంది.

# ఫ్యాన్స్‌కు బిగ్ టెన్షన్: టాప్-100లో కూడా కనిపించని పేర్లు.. వన్డే ర్యాంకింగ్స్ నుంచి రోహిత్, కోహ్లీ ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో కనిపించకపోవడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఐసీసీ బుధవారం (ఆగస్టు 20) ప్రకటించిన లేటెస్ట్ వన్డే ర్యాంకింగ్స్ లో కోహ్లీ, రోహిత్ కనిపించలేదు. టాప్-100 లో కూడా వీరిద్దరూ లేకపోవడంతో అసలు ఏం జరిగిందో ఏం జరగబోతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. రోహిత్, కోహ్లీ కాకుండా మిగిలిన వారి స్థానాలు అలాగే ఉన్నాయి. ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు. గత వారం (ఆగస్టు 13) ప్రకటించిన ర్యాంకింగ్స్ లో రోకో జోడీకి వన్డేల్లో అత్యుత్తమ ర్యాంక్ లు లభించాయి.

రోహిత్ శర్మ రెండో ర్యాంక్ లో ఉంటే విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో నిలిచాడు. బాబర్ (751) ఇటీవలే కాలంలో విఫలం కావడంతో రోహిత్ (756) రెండో ర్యాంక్ కు చేరుకున్నాడు. తొలి స్థానంలో టీమిండియా ఓపెనర్ శుభమాన్ గిల్ (784) ఉన్నాడు. టాప్ -4 ఏకంగా ముగ్గురు టీమిండియా క్రికెటర్లు ఉండడంతో ఫ్యాన్స్ పండగ చేసుకున్నారు. అయితే ఒక్క వారానికే టాప్-5 లో ఉన్న వీరి ర్యాంక్ లు ఏమైయ్యాయో అర్థం కావడం లేదు. ఇది ఐసీసీ లోపమా లేకపోతే రోహిత్, కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ ఏమైనా ప్రకటించబోతున్నారానే విషయం తెలియాల్సి ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెగ్యులర్ గా వన్డే క్రికెట్ ఆడుతూనే ఉన్నారు. వీరిద్దరూ చివరిసారిగా 2025 ఫిబ్రవరిలో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడి అద్భుతంగా రాణించారు. అక్టోబర్ లో ఆస్ట్రేలియాపై జరగనున్న వన్డే సిరీస్ తో మరోసారి మైదానంలో కనిపించనున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపై గత కొంతకాలంగా వన్డే రిటైర్మెంట్ ప్రచారం జరుగుతోంది. వీరిద్దరి వన్డే కెరీర్ ఇక ముగిసిందని.. జట్టుకు వీరి అవసరం ఇక లేదని.. బీసీసీఐ యంగ్ ఇండియా వైపు అడుగులు వేస్తోందని వార్తలు వచ్చాయి. ఓ వైపు వీరిద్దరి ఫ్యాన్స్ వీరి కోసం ఎదురు చూస్తుంటే అంతలోనే వీరి ర్యాంక్ లు కనుమరుగవడం ఫ్యాన్స్ ను టెన్షన్ కు గురి చేస్తోంది. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విషయానికి వస్తే గిల్ అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. బాబర్ అజామ్ రెండో ర్యాంకు లో ఉన్నాడు. ఇండియా నుంచి శ్రేయాస్ అయ్యర్ ఆరో స్థానంలో ఉన్నాడు. కివీస్ ఆటగాడు మిచెల్, శ్రీలంక కెప్టెన్ అసలంక, ఐర్లాండ్ హ్యారీ టెక్టర్ వరుసగా 3,4,5 ర్యాంక్ లలో నిలిచారు.

# డార్లింగ్ 50 కోట్లిచ్చి పంచేయమన్నాడా!

చురుకైన వాణీ కపూర్ తన గ్లామర్‌తో ప్రజలను ఆశ్చర్యపరిచింది!





సినిమా ఫ్లాప్ అయితే చాలా మంది స్టార్ హీరోలు పారితోషికంలో మినహాయింపులిస్తుంటారు. కొంత మంది పూర్తి పారితోషికం తిరిగి నిర్మాతలకు చెల్లిస్తుంటారు. నిర్మాతలకు తిరిగి ఇవ్వాల్సిన పనిలేదు. కానీ నిర్మాత బాగుండాలంటే? అప్పుడప్పుడు హీరోలకు ఇలాంటి త్యాగాలు తప్పవు. సూపర్ స్టార్ కృష్ణ ను నిర్మాతల పాలిట దేవుడుగా చెబుతారు. సినిమా ఫ్లాప్ అయితే తీసుకున్న పారితోషికం మొత్తం తిరిగి చెల్లించిన ఏకైక నటుడిగా కృష్ణకు పేరుంది. ఇప్పటి జనరేషన్ హీరోలు కూడా కొంత మంది అలా చేస్తుంటారు.తాజాగా డార్లింగ్ ప్రభాస్ కూడా అలాంటి దాతృహృదయం గలవారని ఓ డిస్ట్రిబ్యూటర్ మాటల ద్వారా బయట పడింది. ప్రభాస్ హీరోగా రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన %-%రాధేశ్యామ్%-% భారీ అంచ నాల మధ్య విడుదలైన వాటిని అందుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో నిర్మాతలకు భారీ నష్టం వాటిల్లింది. ఆ సినిమాకు గాను ప్రభాస్ 100 కోట్ల వరకూ పారితోషికం తీసుకున్నారుట. దీంతో 50 కోట్లు నిర్మాతలకు తిరిగి ఇచ్చేసి ఆ డబ్బును డిస్ట్రిబ్యూటర్లకు పంచేయమని చెప్పారుట.

ఈ విషయాన్ని ఓ తమిళ డిస్ట్రిబ్యూటర్ చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మరి ఇందులో నిజమెంతో ఆ సినిమా నిర్మాతలు క్లారిటీ ఇవ్వాలి. %-%బాహుబలి%-% నుంచి ప్రభాస్ సినిమాలు పాన్ ఇండియా లో రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఆ సినిమాలన్నీ వందల కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హిట్ అయితే లాభాలు ఏ స్థాయిలో వస్తున్నాయో? ఫ్లాప్ అయితే నష్టాలు కూడా అదే స్థాయిలో ఉంటున్నాయి.

ఇటీవల రిలీజ్ అయిన ఓ రెండు అగ్ర హీరోల చిత్రాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా ఫలితాలు అనుకున్న విధంగా రాలేదు? అన్న టాక్ బలంగా వినిపిస్తుంది. అదే నిజమైతే నష్టాలు తప్పవు. లాంగ్ రన్ లో వాటి భవితవ్యం ఏంటి అన్నది తేలుతుంది. ఇక ప్రభాస్ నటిస్తోన్న %-%రాజాసాబ్%-%, -%పౌజీ%-% చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే.



కృతి సనన్ ఫ్యాషన్ గాంభీర్యం మరియు టైమ్‌లెస్ స్టైల్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com